ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ ఐ కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 14 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 284
Saturday 14 February 2026 | Vol.No 27 Issue No .284
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ప్రజాభిమానమే విజయానికి కారణం

- అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన



హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన మిగతా 2లో..

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

### సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 : ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

- అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా
- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి




హైదరాబాద్,ఫిబ్రవరి 13 : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో మిగతా 2లో..

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

- 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు
- ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం - పిసిసి చీఫ్ మహేష్ కుమార్



నిజామాబాద్,ఫిబ్రవరి 13 : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



హైదరాబాద్,ఫిబ్రవరి13 : మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, మిగతా 2లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి13 : మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ మిగతా 2లో..

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం



గద్వాల,ఫిబ్రవరి13: తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

- మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య

మిగతా 2లో..



## నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్

- బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్



మిగతా 2లో..

## పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

- రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించాలి
- గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు పునరావృతం కారాదు
- శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణను వర్చువల్‌గా ప్రారంభించిన పవన్



అమరావతి,ఫిబ్రవరి13 : దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మిగతా 2లో..

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ


- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
- నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్



అమరావతి,ఫిబ్రవరి13 : ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి మిగతా 2లో..

## జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

- అసెంబ్లీలో ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు
- 20 నెలల కూటమి పాలనలో అభివృద్ధికి పెద్దపీట
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు
- రాజధాని రైతుల త్యాగం మరువలేనిది
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి13 :వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం చంద్రబాబు సాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో మిగతా 2లో..

## ప్రజాభిమానమే విజయానికి కారణం

అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్ధిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజామాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.


## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

హైదరాబాద్,ఫిబ్రవరి13 : ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్

అమరావతి,ఫిబ్రవరి13 : 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ కేబినేట్ లాంఛనంగా బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో ఉదయం 11:15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు. బడ్జెట్ మొత్తం దాదాపు రూ. 3.45-3.50 లక్షల కోట్లు ఉండే అవకాశముందని అంచనాలున్నాయి.. అయితే, బడ్జెట్‌కు ముందే.. అంటే రేపు ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో ఏపీ బడ్జెట్2026-27కు ఆమోదముద్ర వేయనుంది మంత్రివర్గం.. ఆ తర్వాత ఉదయం 11.10 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రారంభం కానుండగా.. 11.15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.. శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఏపీ బ్జడెట్ 2026-27 అభివృద్ధి, సంక్షేమ, మరియు ఎన్నికల హామీలను ప్రధానంగా దృష్టిపెట్టుకుని రూపొందించినట్టుగా తెలుస్తోంది.. ఈ బ్జడెట్‌లో అభివృద్ధి, సంక్షేమం, రైతు, మహిళల సంక్షేమం ప్రధానంగా ప్రాధాన్యం పొందనుంది. 'సూపర్ సిక్స్' హామీలలో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. వ్యయ ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించబోతుంది ప్రభుత్వం.. ఇక, రేపు మధ్యాహ్నం 12.50 కి వ్యవసాయ ప్రత్యేక పద్దును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.. శాసన మండలిలో వ్యవసాయ పద్దును మంత్రి నారాయణ ప్రవేశపెట్టబోతున్నారు..

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం



జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

# పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు


మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పవన్ కల్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు పవన్ కల్యాణ్..శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతామని.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు..

శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

# జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన. కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ఎ÷-లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు. పెన్షన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరిగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014-2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29వేల మంది రైతులు 33 వేల ఎకారాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు. నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాద్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబిటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ.2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ.10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికీ మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇకపోతే ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు. ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలా?ఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలా?జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించు కోవడం లేదు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వర స్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం. తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధం?ప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

# సంపాదకీయం

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణంకోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ది పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్దిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ది సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ది సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ది చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమాయించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది.

# సమాచార మార్పిడికి ముఖ్య సాధనం రేడియో



ప్రపంచవ్యాప్తంగా సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి, సామాజిక మార్పిడిని అందించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాలలో రేడియో ఒకటి. యువతతో సహా ప్రజలు తమను ప్రభావితం చేసే అంశాలపై చర్చల్లో పాల్గొనడానికి ఇది సహాయపడుతుంది. ఇది ప్రకృతి లేదా మానవ నిర్మిత విపత్తుల సమయంలో ప్రాణాలను కాపాడుతుంది.ఇది జర్నలిస్టులకు వాస్తవాలను నివేదించడానికి వారి కథలను చెప్పడానికి ఒక వేదికను అందిస్తుంది. మొదటి ప్రపంచ రేడియో దినోత్సవాన్ని అధికారికంగా 2012లో జరుపుకున్నారు. ప్రపంచ రేడియో దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న నిర్వహించబడుతుంది. రేడియో మాధ్యమ ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1946, ఫిబ్రవరి 13న ఐక్యరాజ్యసమితి రేడియో ప్రారంభించబడింది కాబట్టి, ఆ సందర్భంగా ప్రతిఏటా ఫిబ్రవరి 13న ఈ దినోత్సవం జరుపుకునేలా జనరల్ కాన్ఫరెన్స్ 36వ సెషన్‌లో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ప్రకటించాలని బోర్డు యునెస్కోకు సిఫారసు చేసింది. ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు, ఐక్యరాజ్యసమితి సంస్థలు, అంతర్జాతీయ ప్రాంతీయ సంస్థలు, వృత్తి సంఘాలు, ప్రసార సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు మొదలైనవన్ని ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకోవాలని బోర్డు ఆహ్వానించింది. ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జనరల్ అసెంబ్లీలో ఆమోదించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవం జరుపుకునే విధంగా యునెస్కో డైరెక్టర్ జనరల్ ఈ తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ దృష్టికి తీసుకురావాలని బోర్డు అభ్యర్థించింది. ఈ అభ్యర్థనను యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ పరిగణించి, 36 సి/63 ఫైల్‌లో ఉన్న తీర్మానాన్ని ఆమోదించింది. ప్రపంచ రేడియో దినోత్సవాన్ని 2011 నవంబరులో యునెస్కోలోని అన్ని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ప్రకటించాయి.

సమాచార తరంగిణి ఆకాశవాణి: భారతదేశంలో మెదటి రేడియో ప్రసారాలు 1923 జూన్‌లో రేడియో క్లబ్ ఆఫ్ బొంబార్నరీ ద్వారా ప్రసారమయ్యేవి. తరువాత బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ ఏర్పాటు చేశారు. ప్రయోగాత్మకంగా జూలై 1927లో కలకత్తా, బొంబాయి నగరాలలో ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ ప్రసారాలు చేసింది. ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ప్రసారాలు చేసింది. 1936 సంవత్సరంలో ఆకాశవాణి ప్రభుత్వ సంస్థగా ఏర్పడింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి) మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 కేంద్రాలు 337 ప్రసార కేంద్రాల (144 ఎంవివి కేంద్రాలు, 54ఎస్‌వివి కేంద్రాలు, 139 ఎఫ్‌ఎం కేంద్రాలు)తో 77 ఆకాశవాణి కేంద్రాలు 99.13% ప్రజలకు ప్రస్తుతం ప్రజలకు సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. 1938లో మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో తెలుగు కార్యక్రమాలు ప్రారంభమైనప్పుడు తేనెలొలికే తెలుగులో తొలి సారి తన వాణిని వినిపించిన మొదటి మహిళా అనౌన్సర్ శ్రీమతి పున్నావజ్జుల భానుమతిగారు. ఈమెను రేడియో భానుమతి అని కూడా పిలుస్తారు. ఈమె కూతురు జ్యోత్స్న కూడా రేడియో అనౌన్సర్‌గా రిటైర్ అయ్యింది. తెలుగులో మొదటి రేడియో నాటకం 'అనార్కలి' మద్రాసు కేంద్రం ద్వారా 1938 జూన్‌లో ప్రసారమైంది. శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణ, వింజమూరి నరసింహరావు, ముద్దు కృష్ణ సమర్పించి నటించారు. నటుడు కొంగర జగ్గయ్య, ఉష శ్రీ, ప్రయాగ రామకృష్ణ లాంటి ఎందరో మహానుభావులు ఆకాశవాణిలో పనిచేశారు. మన రాష్ట్రంలో అదిలాబాద్, కడప, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, అనంతపురం, కర్నూలు, కొత్తగూడెం, నిజామాబాద్, తిరుపతి, వరంగల్‌లో ఆకాశవాణి ప్రసార కేంద్రాలు ఉన్నాయి.

మనబాణి ఆకాశవాణి: పెన్నులోనూ... మట్నబైల్ ఫోన్‌లోనూ... కారులోనూ... ఇతర వాహనాల్లోనూ రేడియోలు అమరిపోతున్నాయి . కాలక్షేపానికి, విజ్ఞాన సముపార్జనకు మంచి మాధ్యమంగా మారింది. రేడియో ఆకాశవాణిలో పనిచేసి.. తమ శ్రావ్యమైన స్వరంతో శ్రోతలను కట్టిపడేసి... ఓ వెలుగువెలిగిన పండితులు ఎందరో ఉన్నారు. ఉషశ్రీ రామాయణ వ్యాఖ్యానం రేడియోకు ఎంత పేరు తెచ్చిందో... ఆయనకూ.. రామాయణానికి అంతే ప్రఖ్యాతి తెచ్చింది. సినీ ప్రముఖులు, సాహితీ శ్రేష్ఠులు.. నాటకరంగ ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులూ ఒకరేమిటి ఎందరో మహానుభావులకు 'స్వరం గా" మారింది మన రేడియో. ఎడ్ల బండికి రేడియో పెట్టండి... పసిడి పంటలకు పట్టం కట్టండి , స్వాతంత్ర్య సమర సమయంలో అది బలమైన ప్రచారం సాధనం. కొత్తగా ఎన్ని మాధ్యమాలు పుట్టుకొస్తున్నా చెరగని ఆదరణ దీని సొంతం. గాంధీలాంటి వారితో సైతం కీర్తించబడిన ఘనత దీనిది. ఏం పెద్దయ్యా... అంటూ శ్రోతలు విన్నారంటే టక్కున చెప్పేస్తారు అది పాడిపంటలు కార్యక్రమమని. బాలవినోదం, బాలానందం లాంటి ప్రసారాలను అందిస్తూ చిన్నారులకు దగ్గరయింది. స్త్రీలకు, కార్మికులకు ప్రత్యేక కార్యక్రమాలను ఇవ్వడంలో విన్నూత శైలి. ఇప్పటికీ చాలామంది విద్యకు సంబంధించిన ప్రసారాలను ఈ మాధ్యమంలోనే వింటారట.. ఎందుకంటే పూర్తి దృష్టి చేప్పేదానిపైనే ఉంటుంది కాబట్టి. దీన్ని ఎక్కడికంటే అక్కడికి తేలికగా తీసుకుపోవచ్చు... ఖర్చుకూ బయపడాల్సిన అవసరం లేదు. అందుకే రేడియో అందరి ఆదరణ పొందింది... ఎఫ్.ఎం.ల రాకతో జనాదరణ విపరీతంగా పెరిగింది. అయితే ఆకాశవాణి సంప్రదాయ రీతిలో హుందాగా కార్యక్రమాలను నిర్వహిస్తుండగా.. ప్రైవేట్ ఎఫ్.ఎం.లు మారుతున్నపోకడలకు అనుగుణంగా రెచ్చిపోతున్నాయి.

ఎలా పనిచేస్తుంది...: కాంతి వేగ పౌనపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్‌తో గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేసేదే దూర శ్రవణ ప్రక్రియ అని అంటారు. ఇలాంటి శబ్దాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అని అంటారు. మొదటి రోజులలో వాల్‌వలను ఉపయోగించి తయారు చేసేవారు. వీటికి ఎక్కువ విద్యుత్ వినియోగంతో పాటు పరిమాణంలోనూ చాలా పెద్దవిగా ఉండేవి. ప్రస్తుత టెలివిజన్‌లా ఒక చోట ఉంచి మాత్రమే వినాల్సి వచ్చేది. 1960 వచ్చేటప్పటికి, ట్రాన్సిస్టర్లు వచ్చాయి. వీటితో తయారైన రేడియో అందుబటులోకి వచ్చింది. ఇవి తక్కువ విద్యుత్‌తో పాటు బ్యాటరీల ద్వారా కూడా పనిచేసేవి. రానురాను సాంకేతిక అభివృద్ధి చెందడంతో ఈ రేడియోలు అతి చిన్న పరిమాణంలోకి మారాయి. ప్రసుత్తం ప్రతీ మొబైల్‌లో రేడియో అప్లికేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేస్తున్నారు.

రకాలు...: ప్రజలు వినే రేడియో తరంగాలు మూడు రకాల ఫ్రీక్వెన్సీలలో ఉంటాయి. మధ్య తరహా(మీడియం వేవ్), అతి చిన్న తరంగాలు(షార్ట్ వేవ్), ఎఫ్.ఎమ్(ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్) .

మధ్య తరహా తరంగాలు : ఈ ఫ్రీక్వెన్సీని ముఖ్యంగా కొద్ది ప్రాంతంలో అంటే 200 నుంచి 300 కిలోమీటర్ల పరిధి వరకు ప్రసారానికి వాడతారు. ఈ ప్రసారాలలో నాణ్యత, ధ్వనిలో స్వచ్ఛత మధ్య రకంగా ఉంటుంది. మనం వింటున్న హైదరాబాద్, విజయవాడ ఆకాశవాణి కేంద్రాలు ఈ విధమైన ప్రసారాలు చేస్తున్నాయి. అతి చిన్న తరంగాలు : ఈ ఫ్రీక్వెన్సీని సుదూర ప్రాంతాలకు ప్రసారానికి వాడతారు. రేడియో ట్రాన్స్‌మిటర్‌కు అనుసంధించిన ఏరియల్ కోణాన్ని బట్టి ప్రసార దూరాన్ని నియంత్రిస్తారు. సామాన్యంగా 3500 కిలోమీటర్లను దాటి ఈ ప్రసారాలు ఉంటాయి. ట్రాన్స్‌మిటరు ఏరియల్ కోణాన్ని నియంత్రించి ఈ దూరాన్ని పెంచవచ్చు.. తగ్గించవచ్చు. ఈ ప్రక్రియలో జరిగే ప్రసారాలు చాలా దూరం వినబడినా, ధ్వనిలో నాణ్యత ఉండదు. ప్రస్తుతం ఈ పద్ధతిలో చాలా తక్కువ రేడియో స్టేషన్‌లు ప్రసారాలు చేస్తున్నాయి. బి.బి.సి, వి.వో.ఎ అనే అంతర్జాతీయ రేడియో సంస్థలు ఈ విధానంలో దశాబ్దాలపాటు ప్రసారాలు చేశాయి.. చేస్తున్నాయి. ఎఫ్.ఎమ్. : ఈ ఫ్రీక్వెన్సీని తక్కువ పరిధిలో ప్రసారాలకు వాడతారు. ప్రస్తుతం ఈ ప్రసార విధానంలో ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రేడియో స్టేషన్‌లు ప్రసారాలు అందిస్తున్నాయి. మన భారతదేశంలో కూడ అనేక ప్రైవేట్ ఛానల్స్ ఈ విధానాన్నే పాటిస్తున్నాయి. రేడియో మిర్చి, రెడ్ ఎఫ్.ఎమ్., (93.5) ఈ విధానాన్నే అనుసరిస్తున్నాయి. ఈ ధ్వని తరంగాలు ప్రసారమయ్యే మధ్యలో ఎతైన భవంతులు, కొండలు వస్తే అక్కడితో ఆగిపోతాయి. వచ్చినంత వరకైనా ఈ పద్ధతిలోని ప్రసారాలు నాణ్యతను, ధ్వని స్వచ్ఛతను కలిగి ఉంటాయి. ఇవి కాక, సాంకేతిక పరిజ్ఞాన్ని వాడుకొని శాటిలైటు రేడియోలు, ఇంటర్‌నెట్ రేడియోలు కూడా కొన్నిచోట్ల అందుబాటులో ఉన్నాయి.రెయిన్‌బో : కొత్తగా వస్తున్న ఎఫ్.ఎం.లకు ధీటుగా ఆకాశవాణి తింటే గారెలే తినాలి... వింటే రెయిన్‌బో వినాలి అంటూ దాని అనుబంధ ఎఫ్.ఎం. 'రెయిన్‌బో' ప్రచారం చేపట్టింది. దీనికి విస్తృత ప్రచారం కల్పించడం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు.ఆకాశవాణి...: -ఆలిండియా రేడియో(ఎ.ఐ.ఆర్) ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార ప్రసార యంత్రాంగ అధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి విభాగం. దూరదర్శన్ కూడ ప్రసార భారతిలో భాగమే. ఆకాశవాణి ప్రపంచంలోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయం పార్లమెంట్ వీధిలో భారత పార్లమెంట్ పక్కనే ఉన్న ఆకాశవాణి భవన్‌లో ఉంది. ఆకాశవాణి భవన్‌లో నాటక విభాగం, ఎఫ్.ఎం రేడియో విభాగం, జాతీయ ప్రసార విభాగాలు ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ప్రసారమయ్యే స్టేషన్ కూడా ఉంది. ఈ స్టేషన్‌లో 24 గంటలు కార్యక్రమాలు వస్తూనే ఉంటాయి. రేడియో అద్భుతమైన, శక్తివంతమైన ప్రసార సాధనం.. దేవుడిలో ఉన్న అద్భుతం అందులో ఉంది. - మహాత్మాగాంధీ, చివరి రేడియో ప్రసంగం (1947 నవంబర్ 12).

వ్యవసాయం...: వ్యవసాయ విషయాలను రైతులకు చెప్పడానికి 1966లో పంటసీమలు కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమాన్ని రూపొందించడం, నిర్వహించడంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో అప్పట్లో పని చేస్తున్న శ్రీ గుమ్మలూరి సత్యనా రాయణగారి కృషి ఎంతగానో ఉంది. పంటల గురించి, కొత్త రకాల వంగడాలు, సస్యరక్షణ, వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు చక్కగా వివరించే కార్యక్రమాలు ప్రసారం చేసి ఆయా కార్యక్రమాల ద్వారా వ్యవసాయదారులకు ఎంతగానో దగ్గరయ్యారు. రైతులకు వారి భాషలో, అయా ప్రాంతాల యాసలలో, ఒక్కొక్కసారి అనుభవ జ్ఞులైన రైతులతో సంభాషణలు పొందుపరచి కార్యక్రమాన్ని ఆసక్తి కరంగా వినిపించేవారు. ప్రభుత్వ వ్యవసాయ విభాగాలు, రైతులకు చెప్పాల్సిన విషయాలను ఈ కార్యక్రమం ద్వారా అందించేవి. పంటల గురించే కాక, పశు సంరక్షణ, పాడి పశువులను సాకడం కూడా చక్కగా వివరించేవారు. ప్రస్తుతం టీవీల్లో వస్తున్న కార్యక్రమాలకు స్ఫూర్తి, రేడియోలో వచ్చే పంటసీమలు కార్యక్రమమే కావడం గమనార్హం. దేశాభివృద్ధిలో రేడియో పాత్ర దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోనూ సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోంది.

సంఘం రేడియో...: దళిత మహిళలు ప్రారంభించిన సంఘం రేడియో ఆసియాలోనే తొలి మహిళా రేడియో. భారత్‌లోనే తొలి గ్రామీణ కమ్యూనిటీ రేడియో. జహీరాబాద్‌కు ఐదారు మైళ్ల దూరంలోని మాచునూరు గ్రామంలో ఇది మొగ్గతొడిగింది. ఇది జనం కోసం, జనమే నడిపే రేడియో. దీని కార్యక్రమాలు ప్రతిరోజూ రాత్రి ఎనిమిది గంటల నుంచి తొమ్మిదిన్నర వరకు ప్రసారమవుతాయి. జహీరాబాద్ చుట్టుపక్కల పాతిక కిలోమీటర్ల పరిధిలోని నూట యాభై పల్లెల్లో సంఘం రేడియో వినొచ్చు. పస్తాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న దక్కన్ డెవలప్ మెంట్ సొసైటీ(డీ.డీ.ఎస్.) అనే స్వచ్ఛంద సంస్థ వాళ్ల తరుపున పోరాడింది. సంఘం మనుషులు ఏ చెట్టు కిందో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న పెద్దల ముందు మైకుపెడతారు. వాళ్ల అనుభవ సారమంతా రికార్డు అవుతుంది. ఇలా వారి జీవితానుభవాలను పిల్లలు తెలుసుకోవడానికి ఇదొక మంచి అవకాశం. కొంత మంది కథలు చెబుతారు.. మరి కొందరు సంగీత కచేరీ కూడా చేస్తారు. బుందేల్‌ఖండ్‌లో కూడా ఈ మధ్యే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కచ్ మహిళా వికాస్ సంఘటన్(గుజరాత్), ఆల్టర్నేటివ్ ఫర్ ఇండియా డెవలప్‌మెంట్ (జార్ఖండ్), వాయిస్ ప్రాజెక్ట్ (కర్ణాటక)... ఇప్పటికే కమ్యూనిటీ రేడియోల్ని జనానికి పరిచయం చేశాయి. ఇంకో ఏడాదిలో పాతిక దాకా కొత్త రేడియోలు రావచ్చుని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ రేడియో ఫోరం అంచనా చెబుతోంది. కమ్యూనిటీ రేడియో లైసెన్సు కింద చాలా విశ్వవిద్యాలయాలు సొంత స్టేషన్లు పెట్టుకున్నాయి. ఒక యూనిట్ స్థాపనకు ఐదు లక్షల రూపాయల దాకా ఖర్చు అవుతోంది.

## సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

### 15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ

పెద్దపల్లి,ఫిబ్రవరి13:సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ - ఈర్ల స్వరూప,2వ వార్డు : కాంగ్రెస్ - గాజుల రాజమల్లు,3వ వార్డు: బీజేపీ - కందునూరి సమత,4వ వార్డు: కాంగ్రెస్ - బిరుదు కృష్ణ,5వ వార్డు: కాంగ్రెస్ - గరిగే శోభారాణి,6వ వార్డు: కాంగ్రెస్ - బాకం సాయికిరణ్,7వ వార్డు: కాంగ్రెస్ - వర ప్రదీప్,8వ వార్డు: కాంగ్రెస్ - చింతల రాజు,9వ వార్డు: కాంగ్రెస్ - టికే ప్రభాకర్,10వ వార్డు: కాంగ్రెస్ - అంతటి పుష్పలత11వ వార్డు: బీఆర్ఎస్ - కల్వల శంకరమ్మ,12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ - అమిరిశెట్టి శ్రావణి,13వ వార్డు: కాంగ్రెస్ - సిద్ధ తిరుపతి,14వ వార్డు: కాంగ్రెస్ - వేగోళం పద్మ,15వ వార్డు: కాంగ్రెస్ - గాదాసు మంజుల గెలుపొందారు.

# కొరకరాని కొయ్యగా విష్ణుకుమార్ రాజు



విశాఖపట్టణం, : కూటమి ప్రభుత్వంలో విశాఖ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కొరకరాని కొయ్యగా మారారు. ఆయన వ్యాఖ్యలు ప్రభుత్వంతో పాటు కూటమిని కూడా ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. వరసగా ఆయన ప్రభుత్వానికి, కూటమికి వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయి. విష్ణుకుమార్ రాజు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో బీజేపీ నుంచి గెలిచిన విష్ణుకుమార్ రాజు 2024 అంటే పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికయ్యారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆయన రూటు మారింది. గతంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడిన విష్ణుకుమార్ రాజు ఇప్పుడు అధికార పక్షంలో ఉంటూ కూడా తాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. విష్ణుకుమార్ రాజు కొంత ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉన్నందున ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారన్నకామెంట్స్ కూడా ఎక్కువగా వినపడుతున్నాయి. ఇటీవల రుషికొండ ప్యాలెస్ పై మంత్రి వర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయాన్ని విష్ణుకుమార్ రాజు తప్పు పట్టారు. దానిని స్టార్ హోటల్ కు ఇస్తే సామాన్యులకు ఎలా ప్రవేశం దొరకుతుందని ఆయన సూటిగానే ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారు. తర్వాత భోగాపురం ఎయిర్ పోర్టులో ట్రయల్ రన్ పూర్తయిన సందర్భంగా కూడా విష్ణుకుమార్ రాజు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే కంటే విశాఖ నుంచి విజయవాడకు వందేభార్ రైలులో వెళితే సమయం ఆదాఅవుతుందని చెప్పి ఇబ్బందిలోకి నెట్టారు. రైల్వే మంత్రికి విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ రైళ్లు వేయాలని తాను కోరతానని విష్ణుకుమార్ రాజు చెప్పారు.ఇక గూగుల్ డేటా సెంటర్ పై కూడా ఆయన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలకలం రేపాయి. గూగుల్ డేటా సెంటర్ వస్తే విశాఖ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, పర్యావరణం దెబ్బతింటుందన్న ఆందోళనను విష్ణుకుమార్ రాజు చేశారు. గూగుల్ డేటా సెంటర్ తీసుకు వచ్చిన ఆనందాన్ని కూటమి నేతల్లో విష్ణు ఆవిరి చేసిపారేశారు. ఇక తాజాగా మాజీ మంత్రులు, అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులను కూడా ఖండించారు. అలా ఇళ్ల మీద దాడులు చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అయితే విష్ణుకుమార్ రాజు పబ్లిక్ పల్స్ మాత్రమే చెబుతున్నానని అంటున్నారు. ప్రజలు అనుకుంటున్నదే తాను అంటున్నానని, ప్రభుత్వం మార్చుకుంటే మంచిదని సూచిస్తున్నారు. మొత్తం మీద బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనకు మంత్రి పదవి రాలేదన్న ఆగ్రహంతోనే ఈ వ్యాఖ్యలు చేస్తుండ ఉండి వచ్చని కూటమి నేతలు అంటున్నారు.

## పరీక్షలు రాసే ముందు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన

జన్నారం, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : పదో తర గతి పరీక్షలు రాసే ముందు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వ డాక్టర్ ఉమశ్రీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జన్నారం మండలం లోని తపాలాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్ట ర్ ఉమాశ్రీ సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాసే ముందు మానసిక ఒత్తిడికి గురికా కుండా ఏ విధంగా సిద్ధం కావాలో వెళ్లే ముందు తీ సుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించా రు.సరైన నిద్ర మంచి ఆహారం,యోగ, మెడిటేషన్ ధ్వారా మానసిక ఒత్తిడిని నివారించవచ్చని అదే విధంగా పరీక్ష ఫలితాలు ఏవిధంగా వచ్చినా సాను కూల దృపదంతో ఉండాలని సూచించారు. అనం తరం పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పరిశుభ్ర తపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశా రు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ , ఎంఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఆశా కార్యకర్త లలిత, పాఠశాల ఉపా ధ్యాయులు చంద్రిక, గోపాల్, విద్యార్థులు పాల్గొ న్నారు.

## సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు

### – టీ హబ్ లో పూర్వ సీపీలకు సన్మానం



శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 13: (విజన్ ఆంధ్ర)సైబరాబాద్ పోలీస్ సేవల 23 ఏళ్లు... ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిన కమిషనరేట్‌సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీ–హబ్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజరుకాగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్‌తో పాటు మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. మాజీ డీజీపీ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సీవీ ఆనంద్, వి. నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తదితరులు కమిషనరేట్ అభివృద్ధి ప్రయాణాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం తీసుకువచ్చారని, అంతర్జాతీయ స్థాయిలో కూడా సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. మాజీ డీజీపీ డా. మహేందర్ రెడ్డి 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటుతో ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షోను ప్రదర్శించగా, అనంతరం అతిథులను సన్మానించారు. మొత్తంగా, రెండు దశాబ్దాలకు పైగా సాగిన ప్రయాణంలో సాంకేతికత, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఆర్థిక అక్షరాస్యత, సైబర్ అవగాహన సదస్సు




ఖమ్మం ఆర్సి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (నయా బజార్) నిర్వహించిన అవగాహన సదస్సులోముఖ్య అతిథులు చేతన్ గోరేకర్ ఫణీంద్ర సైబర్ క్రైమ్ డి.ఎస్.పి,?కార్యక్రమ ముఖ్యాంశాలు?ఖమ్మం ఎల్.డి.ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సుమారు 130 మంది విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.?ఆర్థిక అవగాహన: ఆర్‌బిఐ ఎల్‌డిఓ చేతన్ గోరేకర్ సురక్షితమైన బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆర్‌బిఐ కస్టమర్ రక్షణ నిబంధనల గురించి విద్యార్థులకు వివరించారు.?సైబర్ భద్రత: సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీ ఫణీంద్ర గారు ప్రస్తుత కాలంలో జరుగుతున్న రకరకాల సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా భద్రత మరియు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి పాటించాల్సిన సూత్రాలను తెలియజేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఎల్‌డిఓ మరియు డిఎస్పీ గార్లతో ముఖాముఖి చర్చించారు. తమకు ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## విజయదుందిబి మోగించిన కాంగ్రెస్ పార్టీ

### ప్రజా పాలన విజయానికి ఇది సంకేతం కాదా?

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, నూతి శ్రీకాంత్ గౌడ్



హైదరాబాద్ ఫిబ్రవరి 13 తెలంగాణ పుర పోరులో రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పోరేషన్లకు నిర్వహించిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం ప్రజా పాలనకు సంకేతం కాదా అని ప్రశ్నించారు బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే 80% పైగా స్థానాలు తమ పార్టీ ఆదిత్యం సాధించడం ఈ విజయం మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక గిఫ్ట్ అని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఓటర్లు మరొకసారి పట్టం కట్టారని, ఇదే ఉత్సాహం ఊపుతో మార్చి నెలలో జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెసు పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీనికంతటికీ ప్రజలు ఒక కారణమైతే క్రమశిక్షణ పట్టుదల గల కార్యకర్తలు ఆత్మాహుతి దళంగా పనిచేశారని వారందరికీ ముకుళిత హస్తాలతో అభినందనలు తెలియజేస్తున్నానని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలలో కనిపిస్తున్న వేగం, పరిపాలనలో పారదర్శకత, ప్రజలలో పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థ, మొదలైన వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఓటర్లలో సానుకూల భావనను కలిగించాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేసిన అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మలేదని ఎన్నికల్లో కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు అభ్యర్థులకు ఈ సందర్భంగా తన ధన్యవాదాలు తెలిపారు. స్పష్టమైన ఆధిపత్యంతో ముందుకు కాంగ్రెస్‌స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకు వెళ్లడం ప్రజలకు తమ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలే కారణమని ఎవరు ఎన్ని "కారు" కూతలు కూసిన విజ్ఞులైన తెలంగాణ ప్రజలు "హస్తాన్ని" అక్కున చేర్చుకున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నాలుగు ఏళ్ల సమయం ఉండడంతో ఈ ఎన్నికల్లో విపక్ష పార్టీలు గెలిచినా అభివృద్ధి చేయలేవని అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని పట్టణ, గ్రామీణ, ఓటర్లు నమ్మినట్లు ట్రెండ్స్ గుర్తు చేస్తున్నాయని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు, ఇక భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

## బాల్య వివాహం బాలబాలికలభవితకు శాపం

### సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :బాల్య వివాహం బాల బాలికల భవితకు శాపం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాల్య వివాహాలకు హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. బాల్యవివాహానికి గురి అయిన బాధితులు మేజర్ అయినా రెండు సంవత్సరాలలోపు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో వారి వివాహాన్ని రద్దు చేయమని పిటిషన్ వేసుకోవచ్చని తెలియజేశారు. బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరు కూడా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉండి బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మూలించాలని తెలియజేశారు. బాల కార్మికుల నిర్మూలన చట్టం, పోక్సో చట్టం, డ్రగ్ అబ్యూస్ మరియు మోటార్ వాహనాల చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## కొచ్చిలో 70వ ఫిల్మ్‌ఫేర్ సౌత్ సందడి

### –నామినేషన్లలో దక్షిణాది తారల పోటీ




హైదరాబాద్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : ప్రతిష్టాత్మక 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌కు నామినేషన్లు ప్రకటించడంతో దక్షిణాది సినీ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. కేరళ టూరిజం భాగస్వామ్యంతో ఫిబ్రవరి 21న కొచ్చిలోని అడ్లక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 2024లో విడుదలైన మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు చిత్రాలకు సంబంధించిన ఉత్తమ ప్రతిభకు గాను ఈ అవార్డులు అందజేయనున్నారు. మలయాళంలో ఆడుజీవితం 8 నామినేషన్లతో ముందంజలో ఉండగా, కన్నడలో కృష్ణం ప్రణయ సఖి, తమిళంలో అమరన్ 10 నామినేషన్లు అగ్రగాములుగా నిలిచాయి. తెలుగులో పుష్ప–2 ది రూల్, లక్కీ భాస్కర్, హనుమాన్ చిత్రాలు తలా 7 నామినేషన్లతో పోటీని మరింత రసవత్తరంగా మార్చాయి. మలయాళ విభాగంలో ఆట్టం, ఆవేశం, భ్రమయుగం, మంజుమ్మెల్ బాయ్స్, ప్రేమలు, ఉల్లం వంటి చిత్రాలు ఉత్తమ చిత్రంగా పోటీలో ఉన్నాయి. ఉత్తమ నటుడి విభాగంలో మమ్ముట్టి, ఫహద్ ఫాసిల్, పృథ్వీరాజ్ వంటి దిగ్గజాలు నిలిచారు. కన్నడలో భీమ, బ్లింక్, బఘీరా చిత్రాలు ప్రధాన పోటీలో ఉండగా, శివరాజ్‌కుమార్, సుదీప్, దునియా విజయ్ ఉత్తమ నటుడి విభాగంలో నామినేషన్లు సాధించారు. తమిళంలో విక్రమ్, ధనుష్, విజయ్ సేతుపతి, శివ కార్తికేయన్ తదితరులు పోటీలో ఉండటం విశేషం. తెలుగు విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడి, 35 చిన్న కథ కాదు, కమిటీ కుర్రోలు కూడా పోటీలో నిలిచాయి. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, జూ.ఎన్‌టీఆర్, నాని, దుల్కర్ సల్మాన్ తదితరులు నామినేషన్లు పొందారు. ఉత్తమ నటి విభాగంలో రష్మిక మందన్న, నివేతా థామస్, అనుపమ పరమేశ్వరన్, మీనాక్షి చౌదరి వంటి నటీమణులు చోటు దక్కించుకున్నారు. కల్కి 2898 ఏడి చిత్రానికి అమితాబ్ బచ్చన్ సహాయ నటుడిగా నామినేషన్ పొందడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దక్షిణాది సినీ ప్రతిభకు ఇది మరో మహత్తర వేదికగా నిలవనుంది.


## 'విజ్ఞాన్ 'లో ఘనంగా జాతీయ ఇంగ్లీష్ దినోత్సవం

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) ఆధునిక సమాజంలో ఆంగ్లభాష ప్రపంచాన్ని కలిపే శక్తివంతమైన సాధనంగా మారిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు విజ్ఞాన్ ' విద్యాసంస్థలో శుక్రవారం నాడు ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13 న 'జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం' జరుపుకుంటారని అన్నారు. ఆధునిక సమాజంలో ఆంగ్లభాష ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని, ప్రపంచంతో పోటీ పడటానికి ఇంగ్లీష్ ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా పత్రాలు, వివిధ కోర్సులు, అత్యాధునిక సమాచారం ఆంగ్లంలోనే ఉన్నాయని, ఏ రంగంలో రాణించాలన్నా ఆంగ్లంలో 'కమ్యూనికేషన్ స్కిల్స్' ఉండటం అనివార్యమని స్పష్టంచేసారు. ఎంతో విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలంటే ఇంగ్లీష్ లో ప్రావీణ్యత అవసరమని అన్నారు. ఆంగ్లభాష మన ఆలోచన దృక్పథాన్ని ప్రపంచ స్థాయికి తీసుకుపోతుందని వివరించారు. ఇంగ్లీషు అంతర్జాతీయ భాష అని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఈ భాష ఉపయోగపడుతుందని అన్నారు. మాతృభాష మన అస్తిత్వం అయితే ఆంగ్ల భాష మన అవసరమని స్పష్టం చేశారు. వివిధ దేశాల ప్రజలు పరస్పరం మాట్లాడుకోటానికి ఇంగ్లీష్ 'కామన్ లాంగ్వేజ్ 'గా ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశాన్ని ఉద్దేశించి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ శాస్త్రాలను, పరిశోధన అంశాలను, అత్యుత్తమ పుస్తక సంపదను అర్థం చేసుకోవడానికి ఇంగ్లీష్ భాష ఒక సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొంటూ ఆ అవసరాన్ని గుర్తించిన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఒకటవ తరగతి నుండి ఆంగ్లాన్ని బోధన మాధ్యమంగా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటక రచయిత విలియం షేక్స్పియర్ ఆంగ్ల భాషలో రచించడం వలనే ఆయన రచనలు ప్రపంచ ప్రజలు వాటిని చదివే అవకాశం ఏర్పడిందని అన్నారు. ' విజ్ఞాన్ ' కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య మాట్లాడుతూ కెరీర్ లో ఉత్తమశిఖరాలు అధిరోహించుటకు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు, ఇంటర్నెట్ పారిభాషిక వ్యవహారాలకు, అత్యుత్తమ విద్యనభ్యసించుటకు, విదేశీ వ్యవహారాలు మరియు రాయబార కార్యకలాపాలకు ఆంగ్ల భాష తోడ్పడుతుందని తెలియజేస్తూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషను ప్రాథమికస్థాయి నుండే అంకితభావంతో అభ్యసించాలని అభిలషిస్తూ రవీంద్రనాథ్ టాగోర్ కవితా సంపుటి " గీతాంజలి " ఆంగ్లం లో అనువదించబడిన తరువాతే సాహిత్య రంగం లో ప్రపంచ ప్రసిద్ధ " నోబుల్ " బహుమతి అందుకున్న సందర్భాన్ని గుర్తుచేశారు.

## వర్గ పోరు కొంపముంచింది

### –గెలువాల్సిన సీట్లను కోల్పోయింది.

### – తొలిసారి కామారెడ్డి మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగర నుందా?




కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) కామారెడ్డి మున్సిపాలిటీ లో హంగ్ ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు హంగ్ ఏర్పాటుకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ వర్గ పోర్ బిజెపి పార్టీకి కలిసి వచ్చింది, కామారెడ్డి ఎమ్మెల్యేగా వెంకటరమణ రెడ్డి అన్ని తానే ప్రచారం చేశారు. ఆయన చేసిన ప్రచారం సామాన్యులను సైతం ఆలోచింపజేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడ్డ ఇప్పటివరకు, కామారెడ్డి పట్టణంలో బిజెపికి గట్టిపట్టుంది, అయితే సింగిల్ డిజిట్ కే పరిమితమైంది. గతంలో 8 సభ్యులు బిజెపి కౌన్సిలర్ గెలవగా, ప్రస్తుతం16కు చేరింది 20 సభ్యులు కౌన్సిలర్ గా గెలుస్తామనుకున్న బిజెపి 16 తో సరిపెట్టుకుంది, కాంగ్రెస్ పార్టీ బోల్తా పడింది. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు భావించినప్పటికీ వర్గపోరు కొంపముంచింది. ఇటు బిజెపికి, అటు బిఆర్ఎస్ పార్టీకి లాభం చేకూర్చేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేశారు. టిఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు దక్కాయి, 3 స్థానాలు స్వతంత్ర సభ్యులు గెలుపొందారు. కింగ్ మేకర్ గా భారత రాష్ట్ర సమితి ఏర్పడింది. బి ఆర్ఎస్ పార్టీ సపోర్ట్ లేకుండా కామారెడ్డి మున్సిపల్ ను కైవసం చేసుకోవడం ఈరుపాటిలకు వీలు కాదు? బిఆర్ఎస్ సహాయం తప్పనిసరి! కామారెడ్డి మున్సిపాలిటీ పై మొదటిసారిగా బిజెపి జెండా ఎగురుతుందా? ఏమైనా రాజకీయాలు జరుగుతాయా? అనేది పలు అనుమానాలకు తావిస్తుంది.? బిజెపి నాయకత్వం, కాంగ్రెస్ నాయకత్వం, బి ఆర్ఎస్ నాయకత్వం హోరా హోరి ప్రచారం నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరికి పూర్తిస్థాయి మెజార్టీ లభించలేదు. కాంగ్రెస్, టీఆర్ఎస్ బలం తగ్గితే, బిజెపి బలం రెండింతలు పెరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీ పై తొలిసారిగా బీజేపీ జెండా ఎగురు ఉందా? అవునని సంకేతాలు ఉన్నాయి? కామారెడ్డి మున్సిపాలిటీలో పాగావేయాలని జనసేన పార్టీ 9 స్థానాల్లో పోటీ చేసింది. జనసేన పార్టీ ఖాతా తెలవలేదు. బిజెపి గెలువాల్సిన సీట్లలో జనసేన రూపంలో తగ్గాయి. సిపిఎం పార్టీ మూడు స్థానంలో పోటీ చేసి ఖాతా తెరవలేదు. గెలిచే అభ్యర్థులకు గట్టి పోటీని ఇచ్చింది. ఏదేమైనప్పటికీ కామారెడ్డి బల్దియా పై జెండా ఏ పార్టీ ఎగురవేస్తుందనేది, రాజకీయాలు ఎలా మారుతాయి అనేది చూడాల్సి ఉంది.!

## నేడు పుల్వామా అమరులకు నివాళులర్పిస్తూ సిద్దిపేటలో కొవ్వొత్తుల ర్యాలీ

### విదేశీ సంస్కృతికి చిహ్నమైన ప్రేమికుల రోజును పూర్తిగా నిషేధించాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 13విదేశీ సంస్కృతికి చిహ్నమైన ప్రేమికుల రోజునుపూర్తిగానిషేధించాలని బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షుడు మురళి, సిద్దిపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ సహ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరాయి వాడి భార్యను ప్రేమించిన వాలెంటెన్స్ చనిపోయిన రోజును ప్రేమికులరోజు గా నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. అదే ఫిబ్రవరి 14 రోజున జరిగిన పుల్వామా దాడిలో అమరులైన భారత జవాన్ లను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 14 రోజున సాయంత్రం పుల్వామా అమరులకు నివాళులర్పిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రేమికుల రోజును భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులుఅనిల్,సతీష్,సందీప్,సాగర్ పాల్గొన్నారు

## చండూరులో హస్తం హవా 10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్

నల్లగొండ,ఫిబ్రవరి13 ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆర్ఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు,3వ వార్డు: బీఆర్ఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి,4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ,5వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రెడ్డి మధు ,6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు,7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు.

## జీవశాస్త్ర ప్రతిభాపరీక్ష లో రాజాపూర్ విద్యార్థుల ప్రతిభ

కోడేరు ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా కోడేర్ మండలం రాజాపురం గ్రామ విద్యార్థులు మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభాపరీక్షను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు ఈ పరీక్షలో మండల పరిధిలోని పాఠశాలల్లో పాఠశాల స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో తెలుగు మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ విద్యార్థులు హేమలత ప్రథమ స్థానం, సంధ్య ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షకు ఎంపికయ్యారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడేరు ఉన్నత ఎశీజూఱఅస్త్ర ప్రధానోపాధ్యాయులు సుధారాణి, వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన పట్టించుకోరాలి



చింతకాని ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలోని నేరేడ నుంచి కోమట్ల గూడెం వెళ్లే రహదారిలో ఉన్న గంగమ్మ తల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొంది. ఈ బ్రిడ్జి పలు అభివృద్ధి కార్యక్రమాల పేరిట కాంట్రాక్టర్ స్వలాభం కోసం మంచిగా ఉన్న బ్రిడ్జి కూలిపోయే స్థితికి వచ్చిందని, దీనికి ప్రధానంగా అధిక బరువు గల లారీలు, టిప్పర్లు, జెసిపిలు 200 మిషన్లు నిత్యం తిరగడం వల్ల బ్రిడ్జి కూలిపోయే స్థితికి చేరుకుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా నిత్యవసర సరుకులకు, వ్యవసాయపరంగా అలాగే ఆరోగ్యపరంగా చింతకాని మండలానికి వెళ్లాలంటే రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ఏదైనా పనిమీద వెళ్లాల్సి వస్తే బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తుందని, మరి రాత్రి సమయంలో ఆరోగ్యపరమైన సమస్య ఎదురైనప్పుడు అంబులెన్స్ రావాలన్నా ప్రాణప్రాయంగా మారిందని వాహనదారులు విద్యార్థులు విమర్శిస్తున్నారు.ఈ గ్రామం నుంచి నిత్యం ఏదో ఒక పని మీద తహశీల్దార్ కార్యాలయానికి, ఎండిఓ ఆఫీస్, ఐకెపి పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, రైతుల ఎరువుల కోసం తరచూ ఆదారి మార్గం ద్వారా ప్రాణాలను సైతం అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని, అలాగే టిప్పర్లు, లారీలు నిత్యం తిరగటం వలన చుట్టుపక్కల ఈ రోడ్డు నిర్మాణాలకు దాదాపు రెండు నుంచి మూడు ఎకరాల లోపు పంటలపై దుమ్ము ధూళి పడి పంట దిగుబడి తగ్గుతుండోని, ఈ దుమ్ము ధూళి పడటం వల్ల మొక్కజొన్న, వరి, మిర్చి పంటల దిగుబడులకు కారణమవుతున్నాయని, ఇదేమిటని కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా మాకు అన్ని అనుమతులు ఉన్నాయని, కాంట్రాక్టర్ తన జేబు నింపుకోవడానికి రైతు నోట దుమ్ము కొడుతున్నాడని దీనివలన కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆ శిథిలావస్థ లో ఉన్న బ్రిడ్జిపై నుంచి వెళ్లేటప్పుడు వాహనదారులు రైతాంగం ఏదైనా ప్రాణ నష్టం జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటూ ఈ బ్రిడ్జి మరమ్మతులు చేయించాలని, మండల ప్రజలు, వాహనదారులు, రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## ఆరాచకానికి స్వస్తి అభివృద్ధికి పట్టం కట్టిన కందనూలు ప్రజలు

### ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 13నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ ఎలక్షన్లో ప్రజలు అరాచకానికి స్వస్తి పలికి అభివృద్ధి కి పట్టం గట్టిగా ప్రజలు, పది సంవత్సరాల కాలంలో వ్యాపారస్తులను నానా ఇబ్బందులు పాలు చేసిన గత పాలకుల అరాచకాలను అరికట్టడమే మా లక్ష్యం అని ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పారని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు. ఏది ఏమైనాప్పటికీ పట్టణంలో ప్రజలంతా ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వైపు అడుగులు వేస్తున్నారని ముందు ముందు పట్టణ ప్రగతికి కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. 18 వార్డులతో మున్సిపల్ చైర్మన్ కైవసం అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్లు గెలుపు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



కోడేరు పిబ్రవరి 13 విజన్ ఆంధ్ర నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ లో శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీషులో ఉపన్యాసాలు, డ్రామాలు, పాటలు, పద్యాలను పఠించడం జరిగింది. ఇంగ్లీష్ టెన్సెస్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ప్రిపోజిషన్స్, ఆర్టికల్స్ లకు సంబంధించి విద్యార్థులు స్కిట్ రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంగ్లీషు భాష విద్యార్థుల జీవితాలలో ముఖ్యమైన పాత్ర పోషించడం జరుగుతుందని. కావున ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు ఇంగ్లీషులో మాట్లాడడానికి ప్రయత్నం చేయాలని విధ్యార్థులను కోరడం జరిగింది. అత్యున్నత ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గట్టయ్య, మల్లికార్జున్, మల్లికార్జున్, ప్రభాకర్, శ్రీశైలం, శ్రీలత, మహేష్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కరీంనగర్ కార్పొరేషన్ లో బిజెపి హవా

కరీంనగర్ జిల్లా ప్రతినిధి 13 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి పార్టీ హవా ఉంది. కరీంనగర్లో శుక్రవారం కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలు ఎన్ఆర్ఆర్ కళాశాలలో కౌంటింగ్ జరిగింది. ఎన్నికల కౌంటింగ్లో బిజెపి పార్టీ కార్పొరేషన్ సీట్లు అధిక మొత్తంలో గెలుచుకుంది. రెండో స్థానంలో కాంగ్రెస్ ఉంది. మూడో స్థానంలో ఇండిపెండెంట్, నాలుగో స్థానం బిఆర్ఎస్ నిలిచింది. ఎంఐఎం పార్టీ మూడు స్థానాలకు నిలిచింది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రెండు స్థానాలు గెలిచి ఖాతా తెరిచింది.

## ఆయుష్ పరిశోధనలకు ఊతం తెలంగాణలో మూడు కేంద్రాలు

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్న



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) దేశంలో ఆయుష్ ఔషధాలపై ఎన్ని పరిశోధన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి? వాటి ఫలితాలేమిటి? ఎన్ని పేటెంట్లు దాఖలయ్యాయి, పరిశోధనలకు ఎంత నిధులు విడుదల చేశారు? తెలంగాణలో ఎన్ని కేంద్రాలు పనిచేస్తున్నాయి? అని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆయుష్, కుటుంబం, సంక్షేమ శాఖల సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 45 పరిశోధన ప్రాజెక్టుల మద్దతుతో దేశంలో ఆయుష్ ఔషధాల పరిశోధనను కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఆయుర్స్వాన్ పథకం కింద రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఏబీఐహెచ్ఐఆర్ కార్యక్రమాల ద్వారా మొత్తం 45 పరిశోధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. ఇందులో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద 34, ఏబీఐహెచ్ఐఆర్ కింద 11 ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు.లిదేశవ్యాప్తంగా 709 పరిశోధన అధ్యయనాలుఆయుష్ మంత్రిత్వశాఖ పరిధిలోని సీసీఆర్ ఏ ఎస్ , సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం , సీసీఆర్ ఎస్ , సీసీఆర్ వై ఎన్ పరిశోధన మండళ్ల ద్వారా మొత్తం 709 పరిశోధన అధ్యయనాలు చేపట్టినట్లు తెలిపారు. క్లినికల్ పరిశోధనలు, ఔషధ ప్రమాణీకరణ, ప్రజారోగ్య, మౌలిక పరిశోధనలు నిర్వహిస్తున్నారని చెప్పారు.లితెలంగాణలో మూడు ఆయుష్ పరిశోధన కేంద్రాలుదేశవ్యాప్తంగా మొత్తం 98 ఆయుష్ పరిశోధనా కేంద్రాలు పనిచేస్తుండగా, తెలంగాణలో సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం కు తలా ఒక్క పరిశోధనా కేంద్రం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయుర్వేద, హోమియోపతి, యునాని ఔషధాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని ,పరిశోధనలకు రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద రూ. 5.99 కోట్లు, ఏబీఐహెచ్ఐఆర్ కింద రూ. 47.07 కోట్లు కలిపి మొత్తం రూ. 53 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనల ద్వారా 62 ఫలితాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయని,సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ యూ ఎం, సీసీఆర్ హెచ్, సీసీఆర్ ఎస్ సంస్థల ద్వారా పలు పేటెంట్లు దాఖలు చేయగా, అనేక పేటెంట్లు మంజూరయ్యాయని, ఆయుర్వేద మొక్కల భద్రత, ప్రభావిత్వంపై ప్రత్యేక పరిశోధనలు కొనసాగుతున్నట్లు వివరించారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేసినవారికి 146 మంది మందుబాబులకు ఒకరోజు జైలు శిక్ష

### – ఎస్పీ ఎం రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర)మద్యం తాగి డ్రైవ్ చేస్తే భవిష్యత్తే ప్రమాదం అని 146 మందికి కోర్టు శిక్షలు, 13 మందికి ఒక రోజు జైలు శిక్ష! విధించినట్లు కామారెడ్డి ఎం రాజేష్ చంద్ర తెలిపారు. ఒక్క క్షణం అజాగ్రత్త.. జీవితాంతం విషాదం మిగులుస్తుందన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే జిల్లా కామారెడ్డి పోలీసుల కఠిన చర్యలు తీసుకుంటున్నారని, అయినప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ అత్యధికంగా నమోదవుతున్నాయని ఇకనుండి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి జరిమానా జైలు శిక్ష భారీగా ఉంటుందని హెచ్చరించారుఒక్క తప్పు... ఎన్నో ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ఎదుటి వారి ప్రాణాలను తీయడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు ఏమవుతారు అన్న ఆలోచన లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటివారిని ఉపేక్షించే లేదని హెచ్చరించారుకామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి చర్యలను ఏ విధంగానూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 146 మంది వాహనదారులకు కోర్టు శిక్షలు విధించగా, వీరిలో 13 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించబడింది మరియు మొత్తం రూ. 2,00,000/- జరిమానా విధించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,మాట్లాడుతూ,రోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ వారు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో, మీరు తిరిగి క్షేమంగా రావాలనే ఆరాటం దాగి ఉంది. కానీ రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ ఎదురుచూపులను శాశ్వత విషాదంగా మార్చేస్తుంది. గుర్తుంచుకోండి, రోడ్డు ప్రమాదం అంటే కేవలం దినపత్రికలో వచ్చే ఒక వార్త మాత్రమే కాదు.. అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, తండ్రి కోసం ఎదురుచూసే ఒక చిన్నారి ఆవేదన. మీ నిర్లక్ష్యం మీ కోసం వేచి చూసే ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసే పరిస్థితికి తీసుకురావద్దు.మీ క్షణికానందం కోసం మద్యం సేవించి వాహనం నడిపి, రోడ్డుపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదు, ఇది మీ భవిష్యత్తు మరియు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలి. ప్రజల ప్రాణ రక్షణే మా ప్రధాన లక్ష్యం, అందుకే మీ ప్రయాణం క్షేమంగా సాగనివ్వండి! అంటూ సుత్తి మొత్తం హెచ్చరించారు.

## క్రీడలా పట్ల విద్యార్థులకు ప్రోత్సాహం అందించండి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



సిద్ధిపేట అర్బన్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ;సిద్దిపేట పట్టణంలోని మినీ క్రికెట్ స్టేడియంలో టి ఆర్ ఎస్ ఎం ఐ (తెలంగాణ రికగ్నైజేడు స్కూల్ మేనేజ్మెంట్అసోసియేషన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రీమియం లీగ్ కార్యక్రమానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు . ఈసందర్భంగావారుమాట్లాడుతరాజకీయాలతో పాటు క్రికెట్ పట్ల తనకున్నఆసక్తినితెలిపారు .జిల్లాలోనిఎంపిక చేయబడిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం కోసం స్నేహ పూర్వితమైన పోటీ తత్వ క్రీడలు నిర్వహించడం అనేది సంతోషకరమని తెలిపారు .ఇలాంటి క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు . క్రికెట్లో పాల్గొంటున్న టీం సభ్యులందరికీ కరచాలనం చేస్తూ వారిని ప్రీమియం లిగ్ ను ప్రారంభించారు . అనంతరం టి ఆర్ ఎస్ ఎం ఎ జిల్లా అధ్యక్షుడు నరేష్ కుమార్ జిల్లా వ్యాప్తంగా సిద్దిపేట నుంచి రెండు టీములు ,చేర్యాల నుంచి ఒకటి, దుబ్బాక నుంచి ఒకటి, గజ్వేల్ నుంచి రెండు టీంలు ,ఈ పోటీలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్య స్నేహపూరితమైన భావజాలం ఏర్పరిచే ప్రయత్నం కోసం ఇలాంటి క్రీడలు అవసరమని తెలిపారు .

## కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ

### కలెక్టర్ ఆశిష్ సాంగ?వాన్ , ఎస్ పి ఎం రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర)జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ

మారెడ్డి మున్సిపల్ కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర పరిశీలనఎన్నికల నియమావళి పాటిస్తూ పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని కామారెడ్డి జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన కామారెడ్డి మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థ, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ప్రమాణాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఎస్పి గారు పరిశీలించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా కౌంటింగ్ నిర్వహించబడుతోందని తెలిపారు. భద్రతా వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి దశలో అప్రమత్తత పాటించాలని సంబంధిత అధికారులకు, పోలీస్ సిబ్బందికి సూచించారు.కౌంటింగ్ పూర్తయ్యే వరకు విధుల్లో నిబద్ధతతో కొనసాగాలని, చట్టం నియమాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే ఈ కీలక ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఫలితాల వెల్లడి అనంతరం శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు ఏర్పాటు చేయడం బాణసంచా కాల్చడంపై పూర్తి నిషేధం అని ఎస్పీ స్పష్టం చేశారు. ఒకవేళ ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి పొందవలెను. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇంకా అమలులోనే ఉన్నందున, గెలిచిన అభ్యర్థులు వారి అనుచరులు సంయమనం పాటించాలని, ప్రజలందరూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరిస్తూ జిల్లాలో శాంతి సామరస్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

### జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఫిబ్రవరి -13 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో హదియా కార్యక్రమం



బోడుప్పల్, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర) :బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో శుక్రవారం ఖురాన్ పూర్తి చేసిన మైనారిటీ విద్యార్థినిలకు హదియా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మైనారిటీ మత పెద్దలు అమీర్-టల్-హఖ్, అబ్దుల్ అలీ,షీ టీం సభ్యురాలు అస్మా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినిలను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఖురాన్ పూర్తి చేసిన విద్యార్థినిలకు హదియా (గిఫ్టులు) అందజేసి సత్కరించారు. ఈ వేడుక పాఠశాలలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ అరుంధతీ మాట్లాడుతూఖురాన్ పఠనాన్ని పూర్తిచేసిన విద్యార్థినిలకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు నైతిక విలువలు, మతపరమైన జ్ఞానం కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, అరబిక్ ట్యూటర్ ఆసియం బేగం, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

### విద్యతోనే సామాజిక గుర్తింపు

### ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవి




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 13 జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో శుక్రవారం నాడు కళాశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి జి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థి 100% ఫలితాలు సాధించాలని అన్నారు. ఈనెల 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యను ప్రతిష్టంగా గుర్తిస్తుందని వచ్చే సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలు వస్త్రాలతో కూడిన కిట్టు ఇచ్చే యోచనాల్లో ఉన్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భోజనం పరిశీలనలో ఉందన్నారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవి మాట్లాడుతూ ఈకళాశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థితికి చేరుటకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు కావాలని అన్నారు.ఉపాధి దిశగా విద్యనుఅభ్యసించాలన్నారు.విద్యతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం పరీక్షలలో అధికమార్కుల తెచ్చుకున్న విద్యార్థులకు పథకాలుఅందజేశారు.విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించారు.అనంతరం సామూహిక భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లుఈ.రవిప్రకాష్,హరిత, మహమ్మద్ యునూస్, మంజుల,రాజేశ్వర్, సత్యం,శిరీష,నరేందర్ గౌడ్, నాగరాజు,రాజశేఖర్,రాజేశ్వర్,హిఫ్సా,రాజయ్య,తుకారాం, సిద్ధికి,కిరణ్,కృష్ణయ్య, మంజుల,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చాణిక్య సర్వేనే నిజమైంది




ఖమ్మం ఆర్ సి, ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు విడుదల

## విజయోత్సవాలు జరుపుకున్న బి ఆర్ ఎస్,ఇండిపెండెంట్ అభ్యర్థులు




ములుగు, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):ములుగు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 18 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి బైకని అనూష సాగర్,9 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గండ్రకోట వాణి కుమార్, 12 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోరిక రాజు నాయక్ లు డీజే సౌండ్, డాన్సులతో టపాసులు పేల్చుతూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.


## అయిజ మున్సిపాలిటీ బిఆర్ఎస్ వశం



అలంపూర్ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర)అయిజ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ 13 సీట్లతో మున్సిపాలిటీ ని కైవసం చేసుకుంది. మొత్తం 20 కౌన్సిలర్ స్థానాల్లో పోటీ జరుగగా 13 స్థానాలు బి ఆర్ ఎస్, 7 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయి. 1వ వార్డులో బి ఆర్ ఎస్ నుంచి పోటీ చేసిన కురువ తిరుమలేష్ సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి తెలుగు తాయప్ప పై 79 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. 2 వ వార్డులో బి ఆర్ ఎస్ నుంచి పోటీచేసిన షేక్ రజాక్ సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి ఖాజా మొయినుద్దీన్ పై 130 ఓట్ల మెజారిటీతో, 3 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంతోశమ్మ బిఆర్ఎస్ అభ్యర్థి మహేశ్వరమ్మ పై 124 ఓట్లతో, 4 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్.జ్యోతి కాంగ్రెస్ అభ్యర్థి బి.జ్యోతి పై 48 ఓట్ల మెజారిటీ తో, 5 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యుగంధర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఆంజనేయులు పై 9 ఓట్ల మెజారిటీతో, 6 వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి మహేశ్వరి ప్రత్యర్థి పార్వతమ్మ పై 208 ఓట్ల మెజారిటీతో, 7 వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి బి.సరోజ కాంగ్రెస్ ప్రత్యర్థి ఎమ్.పవిత్ర పై 579 ఓట్ల మెజారిటీ తో, 8వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మాల నరసింహులు కాంగ్రెస్ అభ్యర్

## సిపిఎం కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

### కాంగ్రెస్ అసమర్థత వల్లే బీజేపీ గెలుపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) సిపిఎం పోటీ చేసిన రెండు వార్డులో సిపిఎం కు ఓటు వేసిన ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుంది . డబ్బు ,కులం ,మతం కు లొంగ కుండా నిఖార్సైన ఓట్లు సిపిఎం కు పడ్డాయి .సిపిఎం పార్టీ ఈ ఎన్నికల్లో సైద్ధాంతిక రాజకీయ పోరాటం చేసింది . కాంగ్రెస్ అసమర్థత ,లౌకిక పార్టీలతో కలిసి పని చేయకపోవడం వల్లనే బీజేపీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునే పరిస్థితి వచ్చిందని సిపిఎం జిల్లా కమిటీ అభిప్రాయపడుతోంది బీజేపీ విజయం లౌకిక వాదానికి ,భారత రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు లాంటిది . పట్టణ ప్రజల ఆకాంక్షలయిన సిమెంట్ పరిశ్రమను తెరిపించి ,విమానాశ్రయం నిర్మించి ,ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేసి బీజేపీ చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు

## సాయినాథాపురంలో అక్రమ నిర్మాణాలు సీజ్



మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర): మౌలాలి సర్కిల్ 04 పరిధిలోని సాయినాథాపురం ఆర్ కె హెచ్ కాలనీలలో అనుమతి లేకుండా చేపడుతున్న 2 అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...తాముమంజూరీ చేసిన ప్లాన్‌కు భిన్నంగా గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ 3వ అంతస్తు (పాక్షికంగా) చేపడుతున్నారన్నారు. అనధికార నిర్మాణాన్ని సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)ములుగు మున్సిపల్ ఎన్నికల ఫలితాల కోసం ములుగు డిగ్రీ కళాశాలలో లెక్కింపు ప్రక్రియ జరిగింది. 1వ వార్డు ఎస్టీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలోత్ పద్మ విజయం సాధించారు. 2వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోగిల లక్ష్మీ విజయం సాధించారు. 3వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత యాసం విజయం సాధించారు. 4వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటోజు పావని విజయం సాధించారు. 5వ వార్డు ఎస్సీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగ్గిళ్ళ దివ్య విజయం సాధించారు. 6వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ విజయం సాధించారు. 7వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని సునీత విజయం సాధించారు. 8వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లెల స్వాతి విజయం సాధించారు. 9వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి గండ్రకోట వాణి విజయం సాధించారు. 10వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జెల సుష్మిత విజయం సాధించారు. 1వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేశట్టి నవీన్ విజయం సాధించారు. 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు విజయం సాధించారు. 13వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిలువేరు సాంబయ్య విజయం సాధించాడు. 14వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆసియా షాహిన్ విజయం సాధించారు. 15 వార్డు బిసి మహిళ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ విజయం సాధించారు. 16 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ విజయం సాధించారు. 17 వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భరత్ కుమార్ గోనెల విజయం సాధించారు. 18 వార్డు బిసి ఉమెన్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష విజయం సాధించారు. 19 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓం ప్రకాష్ విజయం సాధించారు 20 వార్డు ఎస్టీ జనరల్ రిజర్వేషన్ లో బిజెపి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ విజయం సాధించారు.

## ములుగు మున్సిపాలిటీలో ఇండిపెండెంట్ గా ఉద్యమకారుడి గెలుపు

### 64 ఓట్ల మెజారిటీతో 9వ వార్డులో గెలిచిన గండ్రకోట వాణి కుమార్ యాదవ్

ములుగు ఫిబ్రవరి 13;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మున్సిపాలిటీలో జిల్లా సాధన ఉద్యమకారుడికి ప్రజలు పట్టం కట్టారు. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో స్వంత్ర అభ్యర్థిగా 9 వవార్డు నుంచి బరిలో నిలిచిన గండ్రకోట వాణి కుమార్ యాదవ్ లను ఓటర్లు సాదరంగా అక్కున చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 64 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వాణి కుమార్ యాదవ్ తెలంగాణ, ములుగు జిల్లా సాధన ఉద్యమాల్లో ముందుండి పోరాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలువగా ఏడుగురిలో స్వతంత్ర అభ్యర్థి అయిన వాణి కుమార్ ను గెలిపించుకోవడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తం అవుతోంది. గత బీఆర్ఎస్ పాలనలో 2016లో ప్రత్యేక జిల్లాలను ఏర్పాటు చేసిన సందర్భంలో ములుగుకు అన్యాయం జరుగగా జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రస్తుత రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి పోరాటాలు చేశారు. జర్నలిస్టుల పాదయాత్ర సైతం విజయవంతంగా పూర్తికాగా డిసెంబర్ 1, 2016న జిల్లా ఆత్మగౌరవ సభ జరుగగా కుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. కాగా, ప్రస్తుత మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కుమార్ యాదవ్ తాను కొట్లాడి సమస్యలు



పరిష్కరిస్తాననే హామీతో ముందుకు వెళ్లగా ప్రజలు స్వాగతించారు. కాగా, శుక్రవారం సాయంత్రం ములుగులోని 9వ వార్డు పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో స్థానికంగా అన్ని పార్టీల్లో హర్షం వ్యక్తం చేశారు

## ములుగు చైర్మన్ గా నల్లెల స్వాతి భరత్..?

### – మంత్రి సీతక్క ఆశీస్సులు నల్లెల స్వాతి భరత్ వైపే..



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):ములుగు మున్సిపల్ ఎన్నికలలో 20వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 12 వార్డు కౌన్సిలర్లు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేకుండా మున్సిపల్ చైర్మన్ గిరి కాంగ్రెస్ కే దక్కింది. ములుగు మున్సిపల్ చైర్మన్ బిసి మహిళ రిజర్వేషన్ రావడం దివంగత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి జిల్లాకు, మంత్రి సీతక్కకు ఉన్న ప్రత్యేక అనుబంధంతో మొదటి నుండి చైర్మన్ గిరి నల్లెలకె దక్కుతుందని ఖాయంగా అనిపిస్తుంది. మున్సిపల్ ఎన్నికలలో మొదటి నుండి చైర్మన్ నల్లెల కుటుంబానికే ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పీఠం కోసం బీసీలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎక్కువమంది మహిళా అభ్యర్థులతోనే పోటీలో దిగారు. అందులో కాంగ్రెస్ పార్టీలో బిసి వర్గం నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీలో నిలబడగా అందులో 8వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది. 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి నల్లెల స్వాతి భరత్,బిజెపి పార్టీ నుండి సిరికొండ సునీత బలరాం గట్టి పోటీ ఉన్నప్పటికీ నల్లెల స్వాతి భరత్ సునాయాసంగా విజయం సాధించించడం జరిగింది. ఈ గెలుపు దివంగత నేత నల్లెల కుమారస్వామి ఋణం తీర్చుకునేందుకు ప్రజలు ఇచ్చిన గెలుపుగా ప్రకటించారు. దీంతో మంత్రి సీతక్క నల్లెల స్వాతి భరత్ కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా మంత్రి సీతక్క ఆశీస్సులు నల్లెల స్వాతి భరత్ కే దక్కుతుందని, దాని కోసం రాజకీయ సమీకరణాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## క్యాతనపల్లిలో బిఆర్ఎస్,సిపిఐ కూటమిల జెండా


మందమర్రి,ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర)క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల లెక్కింపులో శుక్రవారం బిఆర్ఎస్,సిపిఐ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 22 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 14 వార్డుల్లో కైవసం చేసుకున్నారు. బిఆర్ఎస్ 10 వార్డుల్లో, సిపిఐ 4 వార్డుల్లో విజయం సాధించాయి. కాంగ్రెస్ పార్టీ 7 స్థానాలకే పరిమితమై నిరాశలో ఉన్నారు. 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. స్థానిక రాజకీయ సమీకరణాల్లో వచ్చిన మార్పులు, సమన్వయంతో సాగిన ప్రచారం కూటమికి అనుకూలంగా మారినట్లు మేధావులు విశ్లేషణ. ఈ సందర్భంగా ఫలితాల అనంతరం కూటమి నాయకులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. క్యాతనపల్లి మున్సిపల్ పాలనలో బిఆర్ఎస్,సిపిఐ కూటమి కీలక పాత్ర పోషించనుంది. బిమంత్రి ఇలాకాలో కాంగ్రెస్ కు షాక్క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవ్వడం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఇలాకా సొంత నియోజకవర్గం కావడంతో కాంగ్రెస్ ఖతం అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ? ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్,సిపిఐ పార్టీలు ముందస్తు పొత్తుతో




బరిలోకి దిగడం వారికి కలిసి వచ్చింది. క్షేత్రస్థాయిలో ఉమ్మడిగా ప్రచారం చేయడం సానుకూల ఫలితాన్ని ఇచ్చింది. ?స్వయంగా మంత్రి వివేక్,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ క్యాతనపల్లి మున్సిపాలిటీలో విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు కూటమి వైపే మొగ్గు చూపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఒక కీలక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో బిఆర్ఎస్ గెలవడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## జిల్లాల్లో భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 163 ( 144 ) అమలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్/వైస్ చైర్‌పర్సన్, పరోక్ష ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలో భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 (144)అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నియమావళి (ఎం సి సి) ప్రకారం జిల్లాలో కఠినంగా అమలులో కొనసాగుతుందని ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్త లో భాగంగా సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రజా లేదా ప్రైవేట్ ప్రదేశంలో ముగ్గురికి మించి



వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అనధికార సమావేశాలు, శిబిరాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే విధంగా గుంపులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. జిల్లాలోఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ వాహనాలు, టూర్ వాహనాలు లేదా ఇతర మార్గాల ద్వారా ముందస్తు అనుమతి లేకుండా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఎన్నికల నియమాలను గౌరవించి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ లో గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం స్థానిక డిటిడిసిలో మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ధ్రువీకరణ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాపాల్గొన్న స్థానిక

సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, నోడల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు

## విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా...




పినపాక, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (టి ఈ ఎల్ ఎస్ ఏ) వారి ఆర్థిక సహకారంతో జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతనందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సభ్యులైన మల్లికార్జున కేశవరాజు ప్రోత్సాహంతో తన బాల్య మిత్రులు అయినటువంటి కె వి రమణమూర్తి ద్వారా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. దాతలు అందించిన ఈ సహకారాన్ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, ఏఐపిసి చైర్ పర్సన్ కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ



గద్వాల ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అక్కడ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, ఎస్పీతోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్ని హాల్స్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్ట


## విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు

### –విధుల నుండి సస్పెండ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

### –చేద్వాయి జడ్పీ ఎస్ ఎస్ పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం జరిగిందనిజిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెంచికల్ పేట మండలం చేద్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ విద్యార్థినులతో అసభ్య పదజాలంతో సంభాషించి, అనుచితంగా ప్రవర్తించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేసిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డైరెక్టర్(ట్రైబల్ వెల్ఫేర్), ఆసిఫాబాద్ డి.ఎచ్.ఇ.డబ్ల్యు. విచారణ జరుపగా విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదు నిజమని తేలడంతో సదరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, పోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు/అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఉద్యోగి సస్పెన్షన్ లో కొనసాగుతారని, ఉత్తర్వులు అమలులో ఉన్న కాలంలో సదరు ఉపాధ్యాయుడు ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనది

## సరోజినీ నాయుడు జయంతి



ముధోల్:ఫిబ్రవరి 13:(విజన్ ఆంధ్ర) లినిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోలి గల స్థానిక రబింద్ర ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు....ఈ సందర్భంగా విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. సరోజినీ నాయుడు స్వాతంత్ర్య సమరయోధురాలు, ప్రతిభావంతమైన కవయిత్రి అని కొనియాడారు. ఆమెకు మహాత్మా గాంధీ "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా గుర్తింపు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా నాయకుడికి పట్టం కట్టిన ప్రజలు



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రజా సేవలో ప్రజల కోసం పరితపించే నాయకులు చాలా అరుదు ఎన్నికల్లో గెలుపు పదువులు రాగానే గర్వాంగా ఫీల్ అయ్యే నాయకులు ఓటు వేసిన ప్రజలు పట్టించునే నాయకులు ఈ రోజుల్లో వున్నారు. మెదక్ పట్టణ ములోని మున్సిపల్ ఎన్నికల్లో రెండు సార్లు ఐదు వార్డు నుండీ ప్రజల విశ్వాసంతోగెలిపొందారు. వార్డు ప్రజలు వార్డలొ సమస్యలు వచ్చిన ఫోన్ చేసిన వెంటనే పరిష్కారం చేసే నాయకులు మామిండ్ల ఆంజనేయులు పండుగలకు పర్వదినాలకు వినాయక చవితి. బతుకమ్మ దసరా సంక్రాంతి పండుగలను ప్రజల మధ్యలోనే జరుపుకుంటారు. వార్డు ప్రజలు ఒక సోదరుడుగా భావిస్తూ ఎంతో ఆప్యాయంగా అంజన్న పిలిచే నాయకుడు ప్రజా నాయకుడిగా ప్రజా బంధువుగా ఈ ఎన్నికల్లో గెలుపొందారు ఈ సందర్భంగా ఐదో వాడు ప్రజలకు ఐదు వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు మీ ప్రేమ అనురాగాలు ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే నా గెలుపు సుసాధ్యమైందని ఈ విజయం మా వార్డు ప్రజలని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు మీడియాతో తెలిపారు.

# అవగాహనతోనే కుష్టు నివారణ సాధ్యం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) ప్రజలందరూ అవగాహన కలిగి ఉంటేనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యం అవుతుందని ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మావల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో కుష్టు నివారణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రజలు అపోహలు వీడి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. శరీరంపై పాలిపోయిన రాగి రంగు గల మొద్దు బారిన మచ్చలు ఎవరికైనా ఉన్నట్లయితే కుష్టు వ్యాధిగా అనుమానించి సమీపంలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. బహుళ ఔషధ చికిత్స (మల్టీ డ్రగ్ థెరపీ) తో ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కుష్టు వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 2027 సంవత్సరం వరకు భారతదేశాన్ని కుష్టు రహిత భారత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతి ఏడాది రెండు సార్లు ఇంటింటా సర్వే నిర్వహించడంతోపాటు, పక్షోత్సవాల్లో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛంగా తమంత తాము పరీక్షించుకొని, అనుమానిత లక్షణాలు ఉన్నవారు ముందుకు వస్తే కుష్టు నివారణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ ఈశ్వర్ రాజ్, అంకోలి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ సర్ఫరాజ్, డీపీఎంవో లు రమేష్,వామన్ రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సుభాష్ సురేష్, ప్రిన్సిపల్ గోపాల కిషన్, ఎం ఎల్ హెచ్ పి శిరీష, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ లో హస్తం హవా

### 17 కాంగ్రెస్, 11 టిఆర్ఎస్, బిజెపి 4, ఎంఐఎం 1, స్వతంత్ర 1

### 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం అనన్య 1057 ఓట్ల మెజారిటీతో విజయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మున్సిపల్ లో హస్తం హవా కొనసాగింది. 34 వార్డులలో రెండు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. కొత్తగడికి ఒకటవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15వ సాకేత్ నగర్ కు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాపగారి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాలు, బిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలు, బిజెపి 4 స్థానాలు, ఎంఐఎం పార్టీ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ ఒక స్థానం, స్వతంత్ర అభ్యర్థి మున్నూరు పుష్పలత శ్రీకాంత్ విజయకేతనం ఎగురవేశారు. 15వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాపగారి విజయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి మున్నూరు పుష్పలత శ్రీకాంత్ లు హస్తం గూటికి చేరారు. వీరిద్దరి చేరికతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంఖ్య 19కి చేరింది. కాంగ్రెస్ పార్టీ స్వయంగా గెలిచిన వార్డులు 1, 2, 7, 10, 22, 25, 31, 11, 17, 20, 23, 29, 32, 18, 21, 27, 30. 15వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి హస్తం గూటికి చేరారు. స్వతంత్ర అభ్యర్థి మున్నూరు పుష్పలత శ్రీకాంత్ కూడా హస్తం గూటికి చేరారు. బిఆర్ఎస్ పార్టీ గెలిచిన వార్డులను 13, 19, 3, 8, 14, 26, 34, 6, 9, 12. బిజెపి గెలుపొందిన వార్డులు 28, 33, 5, 24. ఎంఐఎం పార్టీ 4వ వార్డులో గెలుపొందారు. 16వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి మున్నూరు పుష్పలత శ్రీకాంత్ గెలుపొందారు.

# షాపూర్ నగర్ లో ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

### మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు జిహెచ్ఎంసి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కూన శ్రీనివాస్ గౌడ్ స్పష్టం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించిన నేపథ్యంలో షాపూర్ నగర్‌లో విజయోత్సవ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు షాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రజా మద్దతు భవిష్యత్తు రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో



సాధించిన విజయాన్ని ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తున్నామని అన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి జెండాను ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి భారీ విజయానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో ...ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల లో...40 వసంతాల ముగింపు ఉత్సవాలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాలలో 40 వసంతాల ముగింపు ఉత్సవాలు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. దీనికి కళాశాల ప్రిన్సిపల్ డా. అథిక్ బేగం అధ్యక్షత వహించి ఆమె మాట్లాడుతూ.... కళాశాల సాధించిన విజయాల గురించి గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ / ఎన్సిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "రక్తదానం–ప్రాణదానం" అనే నినాదంతో విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. సుమారు (సంఖ్య) యూనిట్ల రక్తాన్ని సేకరించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడటంలో యువత ముందుండాలని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జై సింగ్ రాథోడ్ ఈ కళాశాల పోస్టర్ ప్రజెంటేషన్, రిప్లిక్ వంటి వాటిని చూసి మరి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు పాల్గొనాలని... చదువు గొప్పతనాన్ని కూడా విద్యార్థులకు తెలియజేశారు. డా. అనిల్ చిద్రాల అతిథిగా విచ్చేసి దివ్యాంగుల కోసం వీల్ చక్రాన్ని బహుమతిగా ఇచ్చారు. ఆకట్టుకున్న చిత్రాల ప్రదర్శన:రక్తదానంతో పాటు, కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ (చిత్రాల ప్రదర్శన) సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కళాశాల ప్రస్థానం, గత కొన్నేళ్ళ



గా సాధించిన విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించిన అరుదైన చిత్రాలను ఇక్కడ ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన పెయింటింగ్స్ మరియు సామాజిక అంశాలపై తీసిన ఛాయాచిత్రాలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఎన్సిసి కోఆర్డినేటర్ యాకు బలి, పృథ్వీ, కోటయ్య, కరుణాకర్, అనిత, స్వప్న, నరేశ్, కునాల్, ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్

### కాంగ్రెస్ కు సై బిఆర్ఎస్ కు నై... ఆందోల్ లో ప్రభావం చూపని బిఆర్ఎస్ పార్టీ , అసలు ఖాతాతెరవని బీజేపీ పార్టీ. విజయోచ్చవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహా

అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): అందోల్ – జోగిపేట మున్సిపాలిటీ పీఠం మంత్రి దామోదర్ రాజనర్సింహా నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. 20 వార్డులలో 16 వార్డులలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్నారు. అందరి చూపు మంత్రి నియోజకవర్గం పైన ఉన్న నేపథ్యంలో ఈ ఎన్నికల్లో మంత్రి దామోదర రాజనర్సింహా రాజకీయ చాణ్యకం,సమర్థ నాయకత్వంలో కార్యకర్తలను సమష్టి కృషితో మున్సిపాలిటీని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.అన్ని తానై ఈ ఎన్నికల్లో మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవడంలో కీలక భూమిక నిర్వహించడం జరిగింది. ఆందోల్ జోగిపేటలో మంత్రి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలుపుకు నాంది పలికాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసిన మున్సిపల్ ప్రజలకు ధన్యవాదాలు



అందోల్ –జోగిపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం... విజయ ఉత్సవ ర్యాలీలో మంత్రి దామోదర రాజనర్సింహా.

తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి 16 వార్డులు,,బిఆర్ ఎస్ పార్టీ నుండి 03వార్డులు , 01వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి (కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి ) గెలుపొందారు.

# కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ : జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మూడుచింతలపల్లి, అలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని టి.చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీతో కలిసి పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్స్ లను నిర్దేశిత కౌంటింగ్ హాల్ కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేసిన అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ ను లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలియా మబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8), బిఆర్ఎస్ ( 7 ), బిజెపి (3 ), బిఎస్పి ( 1 ), స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతలపల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 9 ), బిఆర్ ఎస్ (14 ), బిజెపి (1), ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8 ), బిఆర్ఎస్ (12 ), బిజెపి (4 ) అభ్యర్థులు గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు, ఎన్నికైన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# ఒక్కఓటుతో విజయం కైవసం చేసుకున్న అభ్యర్థి

### ఎత్తుకు పై ఎత్తులు వేసిన చెదరని గుండె ధైర్యం



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర న్యూస్): మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో 6 వార్డు నుండీ హరిత కాంగ్రెస్ పార్టీ నుండీ బరిలో వున్నారు. బిఆర్ ఎస్ పార్టీ నుండి జీవన్ రావు ప్రధాన ప్రత్యర్థి. ఇంకా బీజేపీ ఎంఐ. ఎం ఆయా పార్టీ లను సమియ్యద్దున్ పెండల కిషన్ హైమద్ ఎన్నికల్లో పోటీలో వున్నారు టెన్షన్ తో ఫలితాలు వేలువడ్డాయి. ఒక్క ఓటుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హరిత నిబ విజయం ఇంటి ముందు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల్లో గడప గడపకు ఓటర్లు కలుస్తూ రాష్ట్ర సంక్షేమ పథకాలు తెలుపుతూ ప్రచారం నిర్వహించరు గంతలో రెండు సార్లు ఓటమి చవి చూసింది. ఎక్కడ కూడా ధైర్యం కోల్పోకుండా ప్రజల విశ్వాసంతోనే ప్రచారంలో నెగ్గుకొచ్చింది. బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన అభ్యర్థి ఎన్ని జీముక్కులు చేసిన బయపడకుండా వార్డు ప్రజల మనస్సులొ వుంది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నా వార్డు ప్రజల ఇచ్చిన అవకాశం మరవలేనిదని వార్డు అభివృద్ధి ప్రత్యేక నిధులు తీసుకవాస్తునని నా వార్డు ప్రజలే దేవుడ్లు అని సంతోషని వ్యక్తం చేశారు.

### ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర న్యూస్): శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### బీజేపీ కి ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి అత్యధిక స్థానాలు గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులను క్యాంపులో ఆయన ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణముగా ఆదిలాబాదును తీర్చిదిద్దామన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగిరే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొస్తానన్నారు.

# 44 వ వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను కేసు నమోదు

## నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహణ

**ఆటో మరియు డీజే సీజ్**

**గెలిచిన అభ్యర్థి మరియు ఇద్దరిపై కేసు.**

**రోడ్డు ను అడ్డగించి నందుకు, సౌండ్ పొల్యూషన్ మరియు ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు.**

**ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) మున్సిపాలిటీ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు, సంబంధిత అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత నిర్దేశించిన రోజు మాత్రమే గెలుపొందిన వార్డు సభ్యులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి. నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ పట్టణంలోని బుక్తాపూర్ నందు 44 వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన అభ్యర్థికి అనుకూలంగా డీజే ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ షేక్ షోహేబ్, షేక్ ఇమ్రాన్ మరియు గెలిచిన అభ్యర్థి




మహమ్మద్ రోహిత్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను ముగ్గురితోపాటు పాల్గొన్న వారిపై రోడ్డును అడ్డగించినందుకుగాను సౌండ్ పొల్యూషన్ తో పాటు ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ కే నాగరాజు తెలిపారు.

కేసు నమోదు చేయబడిన వారి వివరాలు.

1) మహమ్మద్ రోహిత్ ం/శీ మహమ్మద్ మసూద్ (వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థి)
2) షేక్ షోహిబ్ తండ్రి షేక్ రహీం
3) షేక్ ఇమ్రాన్ నివాసం దాల్డా కంపెనీ.

గెలుపొందిన కౌన్సిలర్లు కు సంబంధించి టపాకాయలు పేల్చడం ర్యాలీలు నిర్వహించడం డీజేలో ఏర్పాటు చేయడం ఇలాంటివి నిషేధమని తెలిపినప్పటికీ తెలియజేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కేసుల తప్పవని హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు

### -- క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర ) : మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని వికారాబాద్, పరిగి, కోడంగల్, తాండూర్ పట్టణాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సీఆర్పీసీ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలోని అన్ని మునిసిపల్ ప్రాంతాలలో కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడంపై కఠిన నిషేధం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, జిల్లాలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీలు, డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అలాంటి సమాచారాన్ని షేర్ చేసే వారిపై కూడా చర్యలు తప్పవని ప్రజలను ఎస్పీ అప్రమత్తం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి, శాంతిభద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించిన

### కాంగ్రెస్ వార్డు సభ్యుడు సాయి చరణ్ గౌడ్ ...



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు 40 వార్డు సభ్యుడు అమరబోయిన సాయి చరణ్ గౌడ్ 1352 ఓట్లు సాధించి రికార్డు సృష్టించాడు. బిజెపి బలపరిచిన అభ్యర్థి కి 384,బి.ఆర్.ఎస్ అభ్యర్థికి 174 ఓట్లు సాధించగా స్వతంత్ర అభ్యర్థులకు 15/21/25 ఓట్లు రావడం జరిగింది. ఆయన గెలిచిన 40 వార్డు మాత్రమే కాకుండా...ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని 49 వార్డులలో అత్యధిక ఓట్లు సాధించిన వార్డు కౌన్సిలర్ గా నిలవడం గమనార్హం.

## జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13,,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని ఆయన అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి



చాల పురాతన చరిత్ర కలిగిన, సహజ సిద్ధంగా వార్ధా నది లో వెలిసిన శ్రీ సిద్ది హనుమాన్ విగ్రహం ఉంది. భక్తులు శివరాత్రి రోజు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు, కానీ మా గ్రామానికి రోడు సౌకర్యం ఉన్నా కూడా ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. కనీసం జాతర సందర్భంగా భక్తులు వస్తుంటారు. కాబట్టి ప్రభుత్వం, అధికారులు చౌరవ తీసుకొని బస్సు సౌకర్యం కల్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులం కోరుతున్నాము. భడ్గే విజయ్ భక్తుడు తాటిపల్లి

# మున్సిపల్ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థు లు




కల్లూరు,ఫిబ్రవరి13(విజన్ ఆంధ్ర )ఖమ్మం జిల్లాలో తొలిసారి గా మున్సిపాలిటీ గా ఏర్పడిన కల్లూరు ను మొత్తం 20 వార్డుల గా ఏర్పాటు చేయగా 11 వ తారీకున జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలకు 13 తేది శుక్రవారం వెలువడిన ఫలితాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు. 1 వ వార్డు జిల్లెల స్వాతి కాంగ్రెస్ పార్టీ తరుపున 92 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు,2 వ వార్డు బీరెల్లి మాధవరావు 137 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు, 3 వ వార్డు దాసరి సుధారాణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,4 వ వార్డు భూక్య రాంబాయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 115 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు, 5 వ వార్డు శీలం కోటేశ్వరి 232 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు,6 వ వార్డు బానోత్ మారోని 246 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు,7 వ వార్డు ధరావత్ మోహన్ నాయక్ 4 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు, 8వ వార్డు లక్కినేని రఘు బి. ఆర్. యస్ అభ్యర్థి 96 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,9 వ వార్డు కళ్యాణపు నవ్య బి. ఆర్. యస్ అభ్యర్థి 41 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,10వ వార్డు పెద్దబోయిన లక్ష్మి నరసింహారావు కాంగ్రెస్ అభ్యర్థి 42 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,
11వ వార్డు కృష్ణంశెట్టి లక్ష్మి కాంగ్రెస్ అభ్యర్థి విజయం 51 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,12 వ వార్డు మహమ్మద్ ఇస్మాయిల్ బి.ఆర్.యస్ అభ్యర్థి 99 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,13 వ వార్డు దారాల చిన్న లక్ష్మి బి.ఆర్.యస్ అభ్యర్థి 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు, 14 వ వార్డు సయ్యద్ రేష్మ బి.యర్.యస్ అభ్యర్థి 181 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,15 వ వార్డు యాస నాగమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 76 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు, 16 వ వార్డు ఉబ్బన రాంబాబు ఇండిపెండెంట్ అభ్యర్థి 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,17 వ వార్డు కనపర్తి శ్యామల బి. ఆర్. యస్ పార్టీ అభ్యర్థి 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,18వ వార్డు పెడకండి కృష్ణయ్య బి.ఆర్. యస్ పార్టీ 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,19వ వార్డు కంభంపాటి రాధా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 119 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,20వ వార్డు గుండ్ల పుల్లారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ లో గెలిచిన అభ్యర్థులు

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాంలో శుక్రవారం నిర్వహించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, మూడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, నాలుగవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి త హసిన్ ఉన్నిసా, ఆరవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఫారిన్, ఎనిమిదో వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, పదవ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ శెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాడారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కల్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధు కృష్ణ, 27వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంటా లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్న గారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి కైరాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్ద బోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరు లో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు, వారికి కౌన్సిలర్ లు గా నియామక పత్రాన్ని అందజేశారు.

# 30వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటాం

### 30 వార్డ్ కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్



కోదాడ, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర):కోదాడ పట్టణంలో ఈ నెల 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 30 వ వార్డు కౌన్సిలర్ గా కారింగుల ఉమా అంజన్ గౌడ్ బరిలో ఉన్నారు. ఈ మేరకు జరిగిన ఎన్నికలకు ఫలితాలు శుక్రవారం విడుదల కాగా భారీ మెజారిటీతో ఉమా అంజన్న గౌడ్ అభ్యర్థిని అవార్డు ప్రజలు గెలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 వ వార్డు ఓటర్లు అత్యధిక మెజారిటీతో ఎన్నడూ లేని విధంగా ఆప్యాయతతో తనను గెలిపించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు వార్డు సమస్యను తీర్చడానికి ప్రతిక్షణం పోరాడతారని వరహామీ ఇచ్చారు. అవార్డులో మొత్తం 1449 ఓటర్లు ఉండగా 1238 ఓట్లతో వారిని గెలిపించినందుకు వార్డు సభ్యులకు రుణపడి ఉంటానని వారు పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం అవార్డు ప్రజలు ఆనంద ఉత్సాహంతో మిఠాయిలు పంచుతూ గెలిచిన అభ్యర్థి ఉమా అంజన్ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు అనంతరం మహిళలు యువత నాయకులు అందరూ కలిసి వారిని ఘనంగా సన్మానించారు. 30 వ వార్డు అభ్యున్నతికి పటిష్టంగా కృషిచేసి నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని వరా హామీ ఇచ్చారు అనంతరం టపాసులు పేలుస్తూ ఆనందోత్సాహాన్ని అవార్డు ప్రజలు వ్యక్తపరిచారు రాష్ట్రవ్యాప్తంగా ఒక వార్డ్ కౌన్సిలర్ కు ఇంత భారీ మొత్తంలో మెజారిటీ రావడం ఇదే మొదటి సారి అని ఏకపక్ష దిశగా అభ్యర్థికి ఓట్లు నమోదు కావడం విశేషం అన్నారు ఇది కేవలం అవార్డు ప్రజలు తమపై పెంచుకున్న ప్రేమాభిమానాలు మేరకే ఇంత అత్యున్నత మెజారిటీ వారు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం పోటీ చేయడానికి అవకాశం ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇరువురు కు ఉమా అంజన్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


# కాలువకట్ట ఆక్రమణలపై అధికారుల ఆగ్రహం..



పాలేరు ఆర్సీ,13 ఫిబ్రవరి ( విజన్ ఆంధ్ర) : కాలువ కట్టలను ఆక్రమించి పంటలు సాగుచేసి, పక్కరైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరించారు. కూసుమంచి మండలపరిధిలోని పోచారం గ్రామ పరిధి ఎర్రకుంట ఏరియా సర్వే నంబర్ 163,164,165లలోని సాగుభూములగుండా వెళ్లిన భక్తరామదాసు/ఎస్ఆర్ఎస్పీ కాలువకట్టను ఓ రైతు ఆక్రమించి వరిపొలం సాగుచేయడంతో ముందుకు వెళ్లాల్సిన రైతులు అభ్యంతరం వ్యక్తం చేయగా, వినకుండా వరినాటు పెట్టడంతో మిగతా రైతులు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించారు. వెంటనే స్పందించిన డీఈ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి కాలువకు ఉండాల్సిన పరిధిని నిర్ణయించి హద్దులు నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులనుంచి భూసేకరణ చేసుకుని వారికి ముట్టాల్సిన నష్టపరిహారం చెల్లించి కాలువలు తవ్వందని, వాటిని ఎవరూ ఆక్రమించడానికి వీలులేదని అన్నారు. అలా ఆక్రమించి పక్కరైతులకు ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిన అనంతరం ఆ ప్రాంతం ప్రభుత్వానికి చెందుతుందని, అట్టి భూమిపై ఎవరికీ హక్కు ఉండదని తెలియజేశారు. ఇంకోసారి ఇలా ఏరైతుఅయినా కాలువ కట్టలను ఆక్రమించి సాగుచేయడంకానీ, పక్కరైతులను ఇబ్బందులకు గురిచేస్తే తామే ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీ అధికారులు, లష్కర్ వెంకన్న, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

# కామారెడ్డి మున్సిపాలిటీలో ఉత్కంఠ!

### - చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (విజయ క్రాంతి):కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిస్థితిని సృష్టించాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ కింగ్‌మేకర్‌గా నిలవడం ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది.మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 19 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ముఖ్యమైన విజయంగా భావిస్తున్నప్పటికీ, మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు అవసరమైన మెజారిటీ మాత్రం సాధించలేకపోయింది. మరోవైపు బీజేపీ పార్టీ 16 స్థానాలు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం 11 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రస్తుతం రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే స్థితికి చేరుకుంది. అదనంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్‌ను ఏర్పరచడానికి మొత్తం 25 స్థానాల మద్దతు అవసరం. ప్రస్తుతం ఏ పార్టీకి కూడా స్వతంత్రంగా ఆ సంఖ్య లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు అత్యంత కీలకంగా మారింది. బీఆర్ఎస్ ఎవరికి మద్దతు ఇస్తుందనే అంశంపైనే కామారెడ్డి మున్సిపాలిటీలో తదుపరి చైర్మన్ ఎవరు అన్నది నిర్ణయించబడనుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలు బీఆంఎస్ మద్దతు కోసం రాజకీయ చర్చలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ పరిణామాలు కామారెడ్డి మున్సిపల్ పాలన దిశను నిర్ణయించనున్నాయి. స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొన్న ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ తీసుకునే నిర్ణయం కీలకమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎంఎల్ఏ గంప గోవర్ధన్ తీసుకునే నిర్ణయము పై మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు!

# అష్ట గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామసభ

ముధోల్:13ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర న్యూజ్ మండలంలోని అష్ట గ్రామాభివృద్ధిపై గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన అష్ట సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అధ్యక్షతనలో గ్రామ సభను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం ప్రజా సమస్యల పైన చర్చించారు. గ్రామంలోని ఆయా వార్డుల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు మురుగు కాలువలు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త చర్యలు తీసుకునేల నిర్ణయించారు. గ్రామంలో అక్రమంగా నిర్మాణాలు అరికట్టడం, రోడ్లు డ్రైనేజీ పనులను చేపట్టేందుకు తీర్మానించారు. ముఖ్యంగా వేసవి కాలదృశ్య తాగునీటి పెద్దడి లేకుండా లీకేజీలను అరికట్టాలని నిశ్చయించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు తెలియజేశారు. రైతుల పంట పొలాల కు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్తిక భారం తగ్గించేందుకు ఎల్ఈడి వీధిదీపాలను ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లను ఎత్తులో బిగించేందుకు విద్యుత్ అధికారులతో చర్చిస్తామన్నారు. వివో, అంగన్వాడి భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.

## చైన్ స్నాచింగ్ ఘటనలో వేగంగా స్పందించిన టేక్మాల్ పోలీసులు

### స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు: టేక్మాల్ ఎస్సై అరవింద్




మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు టేక్మాల్ ఎస్ఐ అరవింద్ వెల్లడించారు. వివరాల ప్రకారం తంపుల్లూర్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళ పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుండి పరారయ్యారు. బాధితురాలు వెంటనే టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా నిందితులైన పాపయ్య, పోచయ్య గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్ ఘటనలు అధికమవుతున్నాయని ఎస్ఐ అరవింద్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# నమ్మకాన్ని వమ్ము చెయ్యను వార్డు అభివృద్ధికి కృషి చేస్తా



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర న్యూస్): వార్డు ప్రజలు నామీద ప్రేమతో నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకుకృతజ్ఞతలు ఎన్నికల అప్పుడు వాగ్దానాలు మర్చిపోను అని మద్దిబోయన శృతి సంతోష్ అన్నారు.మున్సిపాల్ ఎన్నికలో 23 వార్డు అభ్యర్థి శృతి 47 ఓట్లతో గెలుపుపొందరు. ఈ సందర్బంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిందూ,ముస్లిం, క్రిస్టియన్స్ దసరా రంజాన్ క్రిస్మస్ పడుంగలకు మా వంతు సహాయం వుంటుదని వెల్లడించారు వార్డులోని ఇచ్చిన హామీలను నిలబెట్టుకుటం వార్డు అభివృద్ధి మా లక్ష్యం అని అన్నారు. గంతంలో పాలిచినా నాయకులు లాగా మాయమాటలుతో పబ్బం కట్టమని చెప్పారు. పెళ్లిళ్లు పేరటలకు టెంట్ ఫ్రీ గా ఇస్తుమని ఫ్రీగా మినిరల్ వాటర్ సదుపాయం ఇస్తామని పెన్షన్స్ సీసీ కెమెరాలు స్ట్రీట్ లైట్స్ సదుపాయాలను ఇస్తామని వివరించారు. మా విజయం అహర్నిశలు కృషికి వార్డు ప్రజలకు మహిళలకు యువతకి వృద్దులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవుళ్ల దగ్గర 550 కిలోల బంగారం

హైదరాబాద్, : బంగారం ధర పరుగులు పెడుతోంది. సామాన్యులకు అందనంత దూరం వెళ్లిపోయింది. గత ఏడాది క్రితం వరకు తులం రూ. లక్షకు దిగువగా ఉన్న బంగారం ప్రస్తుతం లక్షన్నరకు పైగానే ఉంది. ఈ విషయం అటుంచితే కొందరు భక్తులు తమ ఇష్టదైవాలకు బంగారం సమర్పిస్తుంటారు. బంగారం కొనుగోలు చేసి ఉంగరాలు, కిరీటాలు, కంఠాభరణాలు, ఇతర ఆభరణాలు వంటివి చేయించి దేవుళ్లకు సమర్పిస్తుంటారు. మరికొందరు బంగారు బిస్కెట్లు, నాణేలు, బంగారం ముక్కలను హుండీలో వేస్తుంటారు ఇంకొందరు తమ కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆభరణాలనే నేరుగా దేవుడికి అర్పిస్తున్నారు. ఇలా బంగారంతో పాటు వెండి వస్తువులను కూడా దేవుళ్లకు కానుకగా ఇస్తుంటారు.అయితే తెలంగాణలోని ప్రధాన దేవాలయాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ఎంతో తెలుసా..? ప్రధాన ఆలయాలైన యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహ్మా స్వామి, భద్రాద్రి రామయ్య వద్ద ఎంత బంగారం ఉండి ఉంటుందో ఆలోచించారా..? ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాల్లో కలిపి మె?త్తం 550 కిలోల బంగారం, 29,582 కిలోల వెండి ఉన్నట్లు తాజాగా దేవాదాయశాఖ గుర్తించింది. ప్రస్తుతం బంగారం కిలో ధర దాదాపుగా రూ.1.50 కోట్లు ఉంది. ఈ లెక్కన 550 కిలోల బంగారం విలువ రూ.800 కోట్లపైగానే ఉంటుందని దేవాదాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక 29,582 కిలోల వెండి విలువ కూడా సుమారు రూ.843 కోట్లుగా ఉందని అంటున్నారు. ఈ రెండూ కలిపితే రాష్ట్రంలోని దేవాలయాల మొత్తం బంగారం, వెండి సంపద విలువ దాదాపు రూ.1,650 కోట్లకు చేరుతుందని చెబుతున్నారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొత్తం 112 కిలోల బంగారం ఉంది. అందులో 65 కిలోలు విమాన గోపురానికి ఉపయోగించగా.. ఇంకా 37 కిలోల బంగారం నిల్వలున్నాయి. మరో 9.768 కిలోలు గోల్డ్ బాండ్ల రూపంలో బ్యాంకుల్లో ఉన్నాయి. 1,742 కిలోల వెండి ఆలయంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో 67.14 కిలోల బంగారం, 1,025.44 కిలోల వెండి ఉన్నాయి. ఇందులో 9 కిలోల బంగారాన్ని గోల్డ్ బాండ్ రూపంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మ వారికి 15 కేజీల బంగారం, 821 కేజీల వెండి ఉన్నాయి. ఇందులో 12.34 కేజీల బంగారాన్ని వివిధ బ్యాంకులో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు

# గర్భిణీ మహిళ రక్షణకు చర్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి: లంగాణ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన గురువారం మహేష్ ఫిర్యాదును పరిశీలించింది. యాదగిరిగుట్ట ఆలయంలో భాగ్యతో లవ్ మ్యారేజ్ చేసుకున్న అనంతరం, ఆ వివాహానికి వ్యతిరేకంగా ఉన్న ఆమె తండ్రి మరియు బావ కలిసి కల్వకుర్తి సమీపంలోని ఆసుపత్రిలో ఆమె నాలుగు నెలల గర్భాన్ని బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నించారని, ఈ తీవ్ర ఒత్తిడి కారణంగా ఒక దశలో ఆమె ఆత్మహత్యకు కూడా ప్రయత్నించిందని, అలాగే పోలీసుల వైపు నుంచి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ద్వారా నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్న ఆరోపణలను కమిషన్ తీవ్రంగా పరిగణించింది. మహిళ స్వేచ్ఛా మరియు స్వచ్ఛంద సమ్మతి లేకుండా గర్భస్రావం చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్న హక్కుల కమిషన్. కల్వకుర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మరియు వంగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను తక్షణమే ఫిర్యాదుపై స్పందించి చట్టప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో వ్యవహారాన్ని పర్యవేక్షించాలని ఆదేశిస్తూ, ఈ విషయంపై 26.02.2026 నాటికి సమగ్ర నివేదిక సమర్పించాలని మరియు అత్యవసరంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు తెలియజేయాలని ఆదేశించింది. ఇదిలావుంటే తెలుగు దినపత్రికలో 'అల్లరి చేస్తున్నాడని కన్నుపోయేలా దాడి? బాలుడిపై అంగన్వాడీ టీచర్ దాష్టీకం' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా నివేదికను సుమోటోగా కేసు నమోదుచేశారు. ఈ అంశం పై వివరణాత్మక నివేదికను సమర్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వారిని ఆదేశించారు.

# "పుర"పాలక ఎన్నికల "పోరు" లో కాంగ్రెస్ విజయ భేరి

--ప్రత్యర్థులను మట్టి కరిపించిన కాంగ్రెస్
-జిల్లా లో ఎదురు లేని శక్తిగా కాంగ్రెస్
--వరుస విజయాలతో కాంగ్రెస్ పార్టీలో జోష్

ఖమ్మం ,ఆంధ్ర విజన్ బ్యూరో మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించింది.ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో గల 117 వార్డుల్లో 83 వార్డుల్లో గెలుపొందడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని దక్కించుకుంది. తద్వారా ఐదు మున్సిపాలిటీల్లోనూ స్పష్టమైన ఆధిక్యతతో చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ పదవులను దక్కించుకోనుంది. కేవలం 21 వార్డులను దక్కించుకుని బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలవగా, సీపీఎం మూడు వార్డుల్లో, సీపీఐ నాలుగు, స్వతంత్రులు ఆరు వార్డుల్లో జిల్లా వ్యాప్తంగా గెలుపొందారు.మున్సిపాలిటీల వారీగా ఏదులాపురంలో మొత్తం 32 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, సీపీఎం 2, సీపీఐ3, ఇండిపెండెంట్ ఒక స్థానంలో గెలుపొందారు. ఇక్కడ పాలకవర్గాన్ని చేపట్టడానికి మేజిక్ ఫిగర్ 16 కాగా, కాంగ్రెస్ 24 వార్డుల్లో గెలుపొందింది.వైరా మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, సీపీఎం 1, సీపీఐ 1, ఇండిపెండెంట్ ఒక స్థానంలో గెలుపొందారు. ఇక్కడ పాలకవర్గాన్ని చేపట్టడానికి మేజిక్ ఫిగర్ 10 కాగా, కాంగ్రెస్ 12 వార్డుల్లో గెలుపొందింది.సత్తుపల్లిలో మొత్తం 23 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ అభ్యర్థులు 6 స్థానాల్లో గెలుపొందారు. ఇక్కడ పాలకవర్గాన్ని చేపట్టడానికి మేజిక్ ఫిగర్ 12 కాగా, కాంగ్రెస్ 17 వార్డుల్లో గెలుపొందింది.కల్లూరు మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 7, ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఇక్కడ పాలకవర్గాన్ని చేపట్టడానికి మేజిక్ ఫిగర్ 11 కాగా, కాంగ్రెస్ 12 వార్డుల్లో గెలుపొందింది.మధిరలో మొత్తం 22 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 1, టీడీపీ అభ్యర్థులు మూడు స్థానాల్లో గెలుపొందారు. కాంగ్రెస్ తో టీడీపీ పొత్తు కుదుర్చుకుని ఇక్కడ విజయం సాధించడం గమనార్హం. మధిరలో పాలకవర్గాన్ని చేపట్టడానికి మేజిక్ ఫిగర్ 13 కాగా, కాంగ్రెస్ స్వతహాగా 18 వార్డుల్లో, మిత్రపక్షమైన టీడీపీ మూడు స్థానాల్లో గెలుపొందింది.గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అత్యదిక స్థానాలు గెలుపొంది తమ సత్తా చాటింది.

# ట్రాన్స్ జెండర్ కావేరి(నాగిళ్ల సుధాకర్)ఘనవిజయం



చిట్యాల ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర);చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ట్రాన్స్ జెండర్ విజయం సాధించడం జరిగింది. మున్సిపాలిటీలో ఒకటవ వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్ అలియాస్ కావేరి కాంగ్రెస్ సిపిఎం ఉమ్మడి అభ్యర్థి పై 103 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాను ఎన్నికలకు ముందు గ్రామస్తులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాను వార్డులో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి అలాగే వార్డులో ఆడబిడ్డ పుట్టిన 10116/- రూపాయలు ఇస్తానని అలాగే గ్రామంలో జరిగే జాతర ఉత్సవానికి 20వేల రూపాయలు మహాలింగేశ్వర స్వామి ఆలయం వరకు వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ను అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించే విధంగా కృషి చేస్తాను. ముఖ్యంగా వార్డులో తీవ్రంగా వేధిస్తున్న కోతుల బెడదల నివారించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. వార్డులో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను అందేలా ప్రయత్నం చేస్తానని తనకు రాజకీయాలు అవసరం లేదని రాజకీయాలకతీతంగానే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి తో కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు

# మున్సిపల్ ఫలితాల్లో కాంగ్రెస్ జోరు

## రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజాభిమానం కుత్బుల్లాపూర్‌లో ఘన విజయోత్సవాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన విశేష ప్రజాభిమానంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా విజయోత్సవాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతు స్పష్టమైందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలకు ఇది ప్రజల మద్దతుగా భావిస్తున్నామని అన్నారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు 284 డివిజన్ పరిధిలోని ఉమ్మడి 131వ డివిజన్‌లో పార్టీ శ్రేణులు విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పార్టీ జెండాలు ఊపుతూ, నినాదాలతో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తామని, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని, ప్రజలకు చేరువగా ఉండే కార్యక్రమాలను కొనసాగించాలని ఈ సందర్భంగా తీర్మానించారు

# వేటు కోసం కొలికపూడి నిరీక్షణ



విజయవాడ, : తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్ట్‌లు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకా కుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారం టూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి.కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు.
వేటు కోసం : కొలికపూడి వ్యవహారం కేవలం ప్రజా సమస్యలకే పరిమితం కాలేదు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై ఆయన చేసిన ఆరోపణలు పార్టీలో భూకంపం సృష్టించాయి. టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత ఇచ్చానని ఆయన అనడం టీడీపీ క్రమశిక్షణను ప్రశ్నించేలా ఉంది. దీనికి ప్రతిగా ఎంపీ చిన్ని, కొలికపూడిని ''వైసీపీ కోవర్టు''గా అభివర్ణించడంతో ఈ వివాదం వ్యక్తిగత దూషణల స్థాయికి చేరుకుంది. నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, పేకాట క్లబ్ నిర్వాహకులకు పదవులు ఇస్తున్నారన్నది కొలికపూడి ప్రధాన ఆరోపణకొలికపూడి వైఖరిని గమనిస్తున్న విశ్లేషకులు దీని వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉందని భావిస్తున్నారు. పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, దానిని 'దళిత నేతపై అణచివేత'గా చిత్రీకరించి సానుభూతి పొందాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో భేటీ కావడం, స్థానిక వైసీపీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన త్వరలోనే పార్టీ మారతారనే ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టి సొంతంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక కేడర్‌ను నిర్మించుకోవాలని ఆయన చూస్తున్నారు.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ కొలికపూడికి నోటీసులు జారీ చేసింది. సాధారణంగా క్రమశిక్షణ విషయంలో కఠినంగా ఉండే చంద్రబాబు, కొలికపూడి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఒకవేళ ఆయనను సస్పెండ్ చేస్తే అమరావతి ఉద్యమ నేపథ్యం ఉన్న వ్యక్తిని పంపించేశారనే అపవాదు వస్తుందని, అలాగని వదిలేస్తే మిగిలిన నేతలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని పార్టీ ఆందోళన చెందుతోంది.మొత్తానికి, తిరువూరు ఎమ్మెల్యే వ్యవహారం టీడీపీలో ఒక 'ముల్లు'లా మారింది. అభివృద్ధి జరగడం లేదని ఆయన అంటున్న మాటలు వాస్తవమా లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేస్తున్న రచ్చా అన్నది పక్కన పెడితే, ఇది కూటమి ప్రభుత్వ ప్రతిష్టను మాత్రం దెబ్బతీస్తోంది. కొలికపూడి స్వయంగా తప్పుకుంటారా లేక పార్టీయే వేటు వేస్తుందా అన్నది వేచి చూడాలి.

# ఆ ప్రాంతాలు.. ఇక సూపర్

నెల్లూరు, : రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను 4 వరుసలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్గంలో రైల్వే లైన్లు పెరగడం ద్వారా సరకు రవాణా వేగవంతంగా చేయవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 774 రైల్వే లెవల్ క్రాసింగ్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను నిర్మించి, రైల్వే గేట్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్- అమరావతి- చెన్నై, హైదరాబాద్-బెంగళూరు వంటి బుల్లెట్ రైలు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల ఏపీకి భారీ ప్రయోజనం చేకూరుతుందని సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. రైల్వేతో పాటు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సైతం నిధుల కొరత ఉన్న కారణంగా, అందుకు అవసరమైన భూసేకరణపై కలెక్టర్లు ఫోకస్ చేయాలని సూచించారు. గడువులోగా భూములు సేకరించేందుకు ప్రయత్నించాలని, తమకు సంబంధం లేదు అనేలా కలెక్టర్లు వ్యవహరించకూడదని మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు సూచించారుప్రస్తుతం ఉత్పత్తుల రవాణా ఖర్చు సగటున 14 శాతంగా ఉందని, దీనిని 7 నుంచి 8 శాతానికి తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 400 లక్షల టన్నుల ఉద్యాన పంటలు ఉత్పత్తి అవుతుండగా, రాబోయే ఐదేళ్లలో దీనిని 1,000 లక్షల టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అనంతపురం నుంచి అరటిపండ్ల రవాణా తరహాలోనే అన్ని రకాల పంటల ఎగుమతుల కోసం మెరుగైన లాజిస్టిక్స్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే సీ ప్లేన్ల నిర్వహణలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని భారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం యూనిట్‌కు రూ. 5.18 ఉన్న వ్యయాన్ని ఎలాగైనా సరే రూ. 4 లోపు (రూ. 3.90) తీసుకురావడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, స్టోరేజీ, డిస్ట్రిబ్యూషన్ అన్నీ ఒకే దగ్గర ఉండేలా నూతన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ట్రూడౌన్ ద్వారా వినియోగదారుడికి ప్రయోజనం దక్కేలా చూస్తామన్నారు. గతంలో నీటి కొరత, విద్యుత్ కొరత అధికంగా ఉండేది. ఇప్పుడు వాటిని అధిగమించామన్నారు. పర్యావరణ హితం కోసం ఆర్టీసీలో 1,000 విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. భూగర్భ జలాలు ఒక్క మీటరు పెరగడం ద్వారా మనకు రూ.4 వేల కోట్ల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా, నిర్లక్ష్యం లేకుండా కలెక్టర్లు, అధికారులు పనిచేసి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.

# అడ్డంగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి

## మండిపడ్డ టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

అమరావతి,ఫిబ్రవరి13(ఆర్ఎన్ఏ):మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేసే ఓ క్రిమినల్ అంబటి రాంబాబు అంట్యూ÷ర్ అయ్యారు. అన్ని వర్గాల ప్రజలను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని మండిపడ్డారు. అరాచక శక్తులకు కులం కార్డు తీసే అర్హత లేదన్నారు.బీసీలు, ఆర్యవైశ్యులను అడ్డగోలుగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి రాంబాబు' అని అనురాధ విమర్శించారు. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాపులతో పాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిందే కాకుండా తగ్గేదేలే అంటూ సైగలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసే రాంబాబుకు.. కుటుంబ సభ్యులు ఆనాడే గడ్డిపెట్టి ఉంటే, నేడు వారు రో÷-డడెక్కాల్సిన పని ఉండేది కాదని పంచుమర్తి అనురాధ హితవుపలికారు.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

## రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

## మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13: భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

# శివరాత్రి 15 ఆదివారమేతేల్చి చెప్పిన పండితులు

శ్రీశైలం,ఫిబ్రవరి13:పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయు తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు.

# వైసీపీ మౌనం - వ్యూహమా? వైఫల్యమా



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడానికి సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మార్చి 9 నాటికి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షం వైఎ స్సార్ కాంగ్రెస్ పా అనుసరిస్తున్న మౌనం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఎన్నికలకు సిద్ధమవుతున్న దాఖలాలు కనిపించకపోవడంతో, గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించినట్లే.. ఇప్పుడు కూడా అదే బాటలో నడుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సూచనలు రాగానే అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంపై పార్టీలు కసరత్తు చేస్తాయి. కానీ వైసీపీలో ప్రస్తుతం అటువంటి సందడి ఎక్కడా కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత క్యాడర్‌ను తిరిగి సమీకరించడంలో నాయకత్వం కొంత తడబడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అధికార కూటమి దూకుడుగా ఉండటం, పోలీసులు , అధికార యంత్రాంగంపై తమకు నమ్మకం లేదని గతంలోనే పార్టీ ప్రకటించినందున , పోటీకి దూరంగా ఉండటమే మేలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఎన్నికలను బహిష్కరిస్తే పరువు దక్కుతుందనేది ఒక వాదన అయితే, అది పార్టీ మనుగడకే ముప్పు అనే సంకేతాలు క్షేత్రస్థాయి నుంచి అందుతున్నాయి. స్థానిక ఎన్నికలు అంటే కేవలం పార్టీ గెలుపోటములే కాదు, గ్రామాల్లో నాయకులు తమ ఉనికిని కాపాడుకునే అవకాశం. ఒకవేళ పార్టీ పోటీ చేయకపోతే, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా అనాథలయ్యే ప్రమాదం ఉంది. పోటీలో లేకపోతే క్యాడర్ నిరుత్సాహపడి, తమ రాజకీయ భవిష్యత్తు కోసం అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం ఉంది.రాజకీయాల్లో మైదానం వదిలి వెళ్లడం ఎప్పుడూ సరైన సంకేతం కాదు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీ గ్రాఫ్ తగ్గుతూ వస్తోందని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్న తరుణంలో, స్థానిక ఎన్నికల నుంచి తప్పుకోవడం ఆ ప్రచారానికి బలం చేకూర్చినట్లు అవుతుంది. ఎన్నికల్లో ఓడినా పోరాడామనే ముద్ర ఉంటే భవిష్యత్తుపై ఆశ ఉంటుంది, కానీ పోటీనే చేయకపోతే పార్టీ బలహీనపడిందనే ముద్ర శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది. ఇది పార్టీ నుంచి వలసలను ప్రోత్సహించడమే కాకుండా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని దెబ్బతీస్తుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. వైసీపీ నాయకత్వం ఈ ప్రచారాన్ని ఖండించి, కేడర్‌లో ధైర్యం నింపాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూనే, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడం ద్వారానే కోల్పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకోవచ్చు. పరీక్షల లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు తగ్గట్టుగా, పార్టీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. లేనిప క్షంలో, ఈ స్థానిక ఎన్నికలు వైసీపీ ఉనికికి పెద్ద పరీక్షగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

ఎమ్మెల్సీ ఎన్నికలు బాయ్ కాట్: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో, గ్రామ పంచాయతీల గడువు ఏప్రిల్ 2తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చిలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేశాయి. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సంకేతాలు రాగానే పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంతో సందడి నెలకొంటుంది. కానీ, వైసీపీ క్యాంపులో కనిపిస్తున్న నిశ్శబ్దం పలు అనుమానాలకు తావిస్తోందిగతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలోనూ పార్టీ నాయకత్వం అదే ఆలోచనలో ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇందుకు అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు, అధికార యంత్రాంగం అధికార కూటమికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వరని వైసీపీ ఆరోపిస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇంకా కోలుకోలేదు. ఆర్థికంగా, సామాజికంగా దాడులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎన్నికల బరిలోకి దిగడం సాహసమేనని కొందరు భావిస్తున్నారు. ఓడిపోతే వచ్చే పరాభవం కంటే, వ్యవస్థలపై నిరసనగా పోటీకి దూరంగా ఉన్నామని చెప్పడం ద్వారా పార్టీ పరువు కాపాడుకోవచ్చనేది కొందరి వాదన.రాజకీయాల్లో 'మైదానం వదిలి వెళ్లడం' అంటే ప్రత్యర్థికి వాకోవర్ ఇవ్వడమే. స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కావు, అవి పార్టీ గ్రామస్థాయి ఉనికిని చాటుకునే అవకాశం కల్పిస్తాయి. పార్టీ పోటీ చేయకపోతే దశాబ్దాలుగా జెండా మోసిన కార్యకర్తలు రాజకీయంగా అనాథలవుతారు. తమ ఉనికి కోసం వారు అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే ప్రమాదం ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీని వీడుతున్న తరుణంలో, ఎన్నికల నుంచి తప్పుకుంటే పార్టీ పూర్తిగా బలహీనపడిందనే ముద్ర పడుతుంది. ఇది పార్టీ నుంచి భారీ వలసలకు దారితీసే అవకాశం ఉంది.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. పోరాటం చేయకుండా తప్పుకోవడం వల్ల వైసీపీకి దీర్ఘకాలికంగా నష్టమే జరుగుతుంది. ఓడినా పోరాడామనే ముద్ర ఉంటేనే క్యాడర్‌లో భవిష్యత్తుపై ఆశ చిగురిస్తుంది. వైసీపీ నాయకత్వం అధికార పార్టీ అక్రమాలను ఎండగడుతూనే, ప్రజాక్షేత్రంలో గట్టిగా నిలబడాలి.మార్చిలో జరగబోయే ఈ స్థానిక ఎన్నికలు వైసీపీకి ఒక "లిట్మస్ టెస్ట్" లాంటివి. ఈ పరీక్షలో పోటీ చేసి ఉనికిని చాటుకుంటుందో లేక బహిష్కరణ పేరుతో వెనకడుగు వేస్తుందో వేచి చూడాలి. ఏదేమైనా, ఈ నిర్ణయం ఏపీ రాజకీయాల్లో వైసీపీ భవిష్యత్తును నిర్ణయించబోతోంది.

# ఆ ప్రాంతాలు.. ఇక సూపర్

నెల్లూరు, : రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను 4 వరుసలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్గంలో రైల్వే లైన్లు పెరగడం ద్వారా సరకు రవాణా వేగవంతంగా చేయవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 774 రైల్వే లెవల్ క్రాసింగ్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను నిర్మించి, రైల్వే గేట్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్- అమరావతి-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు వంటి బుల్లెట్ రైలు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల ఏపీకి భారీ ప్రయోజనం చేకూరుతుందని సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. రైల్వేతో పాటు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సైతం నిధుల కొరత ఉన్న కారణంగా, అందుకు అవసరమైన భూసేకరణపై కలెక్టర్లు ఫోకస్ చేయాలని సూచించారు. గడువులోగా భూములు సేకరించేందుకు ప్రయత్నించాలని, తమకు సంబంధం లేదు అనేలా కలెక్టర్లు వ్యవహరించకూడదని మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు సూచించారుప్రస్తుతం ఉత్పత్తుల రవాణా ఖర్చు సగటున 14 శాతంగా ఉందని, దీనిని 7 నుంచి 8 శాతానికి తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 400 లక్షల టన్నుల ఉద్యాన పంటలు ఉత్పత్తి అవుతుండగా, రాబోయే ఐదేళ్లలో దీనిని 1,000 లక్షల టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అనంతపురం నుంచి అరటిపండ్ల రవాణా తరహాలోనే అన్ని రకాల పంటల ఎగుమతుల కోసం మెరుగైన లాజిస్టిక్స్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే సీ ప్లేన్ల నిర్వహణలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని భారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం యూనిట్‌కు రూ. 5.18 ఉన్న వ్యయాన్ని ఎలాగైనా సరే రూ. 4 లోపు (రూ. 3.90) తీసుకురావడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, స్టోరేజీ, డిస్ట్రిబ్యూషన్ అన్నీ ఒకే దగ్గర ఉండేలా నూతన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ట్రూడౌన్ ద్వారా వినియోగదారుడికి ప్రయోజనం దక్కేలా చూస్తామన్నారు. గతంలో నీటి కొరత, విద్యుత్ కొరత అధికంగా ఉండేది. ఇప్పుడు వాటిని అధిగమించామన్నారు.పర్యావరణ హితం కోసం ఆర్టీసీలో 1,000 విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. భూగర్భ జలాలు ఒక్క మీటరు పెరగడం ద్వారా మనకు రూ.4 వేల కోట్ల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా, నిర్లక్ష్యం లేకుండా కలెక్టర్లు, అధికారులు పనిచేసి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.

# పోర్టు రాకతో మచిలీపట్టణానికి మహర్దశ



విజయవాడ, : మచిలీపట్నం రూపురేఖలు మారబోతున్నాయి. అక్కడ కొత్తగా షిప్ బిల్డింగ్, రిపేర్ల కోసం సెంటర్ ఏర్పాటు చేయడానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం మారిటైమ్ బోర్డుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మచిలీపట్నంలో షిప్‌బిల్డింగ్, రిపేర్ సౌకర్యాల ఏర్పాటు కోసం పలు సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. అనుకున్నట్లుగానే మచిలీపట్నం వాసుల కల నెరవేరనుందని జనసేన పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు.. ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్న మచిలీపట్నం పోర్ట్ పనుల్ని కేంద్రం సహకారంతో మరింత వేగవంతం చేసింది. తాజాగా మచిలీపట్నంలో నౌకా నిర్మాణం (షిప్ బిల్డింగ్), మరమ్మతుల కోసం కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. మారిటైం బోర్డు సీఈవో ఆర్‌ఎఫ్‌పీ జారీ చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏపీ మారిటైం బోర్డు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాన్ని డీబీఎఫ్‌వోటీ (డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేటింగ్ అండ్ ట్రాన్స్‌ఫర్) విధానంలో ఏర్పాటు చేయనున్నారు.మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ ప్రతిపాదించిందట. 200 ఎకరాలలో, సుమారు రూ.1,500 కోట్లతో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ మచిలీపట్నంలో నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతోందట. ఈ మేరకు భూమిని కేటాయించాలని కూడా కోరింది. అయితే రూ.7,600 కోట్లతో ప్రాజెక్టు చేపట్టేందుకు యునైటెడ్ పెట్రో గ్రూప్ కూడా అధికారులతో సంప్రదింపులు జరుపుతోందట. త్వరలోనే దీనిపై కూడా క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణ పనులు రూ.4,735.18 కోట్ల వ్యయంతో జరుగుతున్నాయి. మచిలీపట్నం పోర్టులో 2026 డిసెంబరు నాటికి కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందించారు. 'మచిలీపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మ త్తుల సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం బందరు అభివృద్ధికి కొత్త అధ్యాయం. పోర్ట్ రూపురేఖలు మారి, ఉపాధి అవకాశాలు విస్తరించే చారిత్రాత్మక నిర్ణయం. ఈ అంశానికి సంబంధించిన జీవోను జారీ చేసి అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి నా కృతజ్ఞతలు' అంటూ మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# ఆస్తి పన్ను బకాయిలుంటే ఆస్తులు సీజ్

విశాఖపట్టణం, : విశాఖపట్నంలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై జీవీఎంసీ అధికారులు ఫోకస్ పెట్టారు. నగరంలో మొండి బకాయిలను వసూలు చేసేందుకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి ముందుగా నోటీసులు ఇస్తున్నారు.. ఒకవేళ వారు స్పందించని పక్షంలో ఆస్తుల దగ్గర బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. అప్పటికి చెల్లించినవారికి ఊహించని షాకిస్తున్నారు.. ఆ ఆస్తుల్ని సీజ్ కూడా చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు కఠినగా వ్యవహరిస్తుండటంతో పెండింగ్ బకాయిలు ఒక్కొక్కటిగా వసూలవుతున్నాయివిశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో 6,02,937 ఆస్తి పన్ను అసెస్‌మెంట్‌లు ఉంటే.. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.566.41 కోట్లు పన్ను రావాలి. అయితే ఇప్పటి వరకు రూ.360 కోట్లు మాత్రమే చెల్లించగా.. మిగిలిన మొండి బకాయిల్ని కూడా రాబట్టేందుకు సిద్ధమయ్యారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మొండి బకాయిలపై ఫోకస్ పెట్టారు.. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి వరుసగా నోటీసులు జారీ చేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో లక్షా 36వేల 149మంది ఆస్తి పన్ను చెల్లించాల్సిన వారు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.. వీరందరికి జప్తు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు వెళ్లాయి. వీరిలో లక్షా 10వేల 136మందికి అధికారులు నోటీసులు ఇచ్చారు.. అయితే వీరిలో కూడా కొందరి నుంచి స్పందన రాలేదు. ఈ క్రమంలో వారి ఆస్తుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ నోటీసులు పన్ను బకాయి వివరాలు ఉన్నాయి.. ఒకవేళ అప్పటికి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోతే.. వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు అధకారులు.ఇటీవల నగరంలోని ఓ సంస్థ మూడేళ్ల నుంచి రూ.87,74,916 పన్ను చెల్లించడం లేదు.. వారికి జప్తు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. ఈ క్రమంలో అధికారులు ఆ సంస్థ ముందు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే మరో సంస్థ ఏకంగా ఐదేళ్ల నుంచి పన్ను చెల్లించడంలేదు.. అక్కడ కూడా హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేశారు. మరో వ్యక్తి తొమ్మిదేళ్ల నుంచి ఆస్తి పన్ను చెల్లించలేదు.. అక్కడ కూడా బోర్డు పెట్టారు. ఇలా బోర్డు పెట్టినా పన్ను చెల్లించనివారి ఆస్తుల్ని సీజ్ చేస్తున్నారు. ఈ తాజా పరిణామాలతో చాలామంది పన్నులు వసూలు చేస్తుండగా.. కొందరు మాత్రం వేచి చూసే ధోరణిలో ఉన్నారు.ఇదిలా ఉంటే.. విశాఖపట్నం జిల్లా తలసరి ఆదాయంలో నంబర్ వన్‌గా ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సీఎం సోమవారం రోజు మంత్రులు, కార్యదర్శులలతో అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో గత ఏడాది విశాఖపట్నం జిల్లా.. స్థూల ఉత్పత్తిలో రూ.1,44,192 కోట్లతో ప్రథమ స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో కూడా రూ.1,60,771 కోట్లతో ఫస్ట్ ప్లేస్‌లో నిలబడింది.

# సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

## పోర్టుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం

## అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి13: జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు



ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# సినిమా



# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ




విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు.సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# ఓటీటీలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు




చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించిందిఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.


# ఓటిటిలో కాదు..నేరుగా థియేటర్లకే

## మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల




నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెశిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది. మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷-లాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.

# రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు




బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు



గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷-గ్గ్ం÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్లడించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర



వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.

## 19 నుంచి శుభముహూర్త కాలం

### ఎప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు

కాకినాడ,ఫిబ్రవరి13: ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం

## చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి

ఇస్లామాబాద్,ఫిబ్రవరి13: కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణలో బీజేపీ తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేశాం

### కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు.
### ఈ విజయం మహాశక్తి అమ్మవారికి అంకితం.
### అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేసి చూపిస్తాం.
### మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్...



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 13 (విజన్ ఆంధ్ర)కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో కార్పొరేషన్ పై జెండా ఎగరేయడం నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ. 7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "కరీంనగర్ తీర్పు స్పూర్తితో భాజాప్త చెబుతున్నా.... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం."అని చెప్పారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.....మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్బుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. ఈ సంతోషం పట్టలేనిదిఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీగారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం.బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. అభివృద్ధి మాట్లాడరు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు. కరీంనగర్ ప్రజలను ఆదుకునేది, అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు. 5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం.కరీంనగర్ అభివృద్ధికి రూ. 1500 కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నయాపైసా ఇయ్యలేదు. ప్రజలు బేరీజు వేసి ఆశీర్వదించారు.నేను ఒక సామాన్య కార్యకర్తను. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన. రెండుసార్లు ఎంపీగా గెలిచిన. బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించింది. నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ. 7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు.కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో 3 గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు. అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు. మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. వారందరి సహకారం తీసుకుంటాం. అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతాం.కరీంనగర్ ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది. బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో 7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు. ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్ లో ఆ పార్టీని బద్దలు కొట్టినం. ఎంఐఎం కు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది. వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు. ఇయాళ వారి పోరాటాలు, త్యాగాలు ఫలించాయి.మొత్తం 66 డివిజన్లలో సర్వే చేసి 56 మందికి కట్టర్ బీజేపీ కార్యకర్తలకే సీట్లు ఇచ్చినం. ఇయాళ 33 మంది గెలిచారు. 100 ఓట్లలోపు తేడాతో మరో 10 మంది బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారు.భాజాప్త చెబుతున్నాం... బరాబర్ గెలిచినం. ఇదంతా ప్రజల ఆశీర్వాదం. ప్రజలకు మోదీపట్ల ఉన్న ప్రేమ, విశ్వాసమే కారణం.కరీంనగర్ స్పూర్తితో జీహెచ్ఎంసీపైనా కాషాయ జెండాను ఎగిరేస్తాం. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు. కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది. సవాల్ చేసి చెబుతున్నాం... బాజాప్తా చెబుతున్నం... హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాంకష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్. బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్... నేను మహాశక్తి అమ్మవారిని నమ్ముకున్న. సేవ చేసే అవకాశం కల్పించాలని మొక్కుకున్నా. ఆ తల్లి ఆశీర్వాదం ఈ గెలుపుకు ప్రధాన కారణం. అమ్మవారి దయతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తాం. కరీంనగర్ కార్పోరేషన్ ను ప్రక్షాళన చేస్తాం. ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాంపార్టీని నమ్ముకుని, చెప్పిన మాట విని నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తాం. కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం అయింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయాన్ని సాధించారు,కారు పల్టీలు కొట్టింది కమలం రెక్కలు ఊడిపోయాయిపది స్థానాలతో ప్రభుత్వానికే పట్టం కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఎల్లారెడ్డిలో బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గట్టి ప్రయత్నం చేశారు ఓకేఒక వార్డు కైవసం, చేసుకున్నారు ఖాతా తెరవని బిజెపి కి డిపాజిట్లు గల్లంతయినట్లు తెలుస్తోందిరాష్ట్ర నాయకుల ప్రచారం మున్సిపాలిటీ ప్రజలపై ఈ మాత్రం ప్రభావం చూపలేదు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎంతో కష్టపడిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు 12 వార్డుల్లో ఒక్క వార్డు ను మాత్రమే ప్రజలు కారులో కూర్చోబెట్టారు . ముమ్మర ప్రచారం, చేసిన, ప్రజలు సానుభూతి చూపకపోవడం, పట్ల ఎల్లారెడ్డి పట్టణంలోని మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గెలుపు ఓటమికి నాంది అని, అంటూ ఒకవైపు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.- ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ఖాతా తెరవని బిజెపి భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నుండి రెండో టర్ములో కూడా ఒక్క వార్డ్ లో కూడా ఖాతా తెరవకపోవడం నాయకుల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనమని పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నప్పటికీ కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో నిధులు అందించినప్పటికీ భారతీయ జనతా పార్టీ గల్లీలో



గెలవకపోవడం కారణమేమిటని పలువురు భాజపా నాయకుల నిర్లక్ష్యమే దీని కారణమని పలువురు బిజెపి సానుభూతిపరులు మండిపడుతున్నారు.

**- 12 స్థానాలకు పది స్థానాలు గెలుచుకున్నాం...!** అధికార కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో 12 స్థానాల్లో పోటీ చేసి ప్రభుత్వం అధికార పార్టీ అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ చేసిన సేవలు కృషి పట్ల ప్రజలు సంతృప్తి చెంది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని రకాల ప్రయత్నాలు చేసిన పజలను ఏ విధంగా మార్చలేరని ప్రజలకు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉందని అందుకే ప్రజలు 10 వార్డులకు పట్టం కట్టారని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. రోడ్డుపై బైఠాయించడం భయభ్రాంతులకు గురి చేయడం ఎన్నో నిందలు వేసి ప్రజల మధ్యలో చేరి తప్పుడు ప్రచారం చేసిన వారికి ప్రజలు నేడు బుద్ధి చెప్పారని ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలే నేడు గెలుపుకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతాయని ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు పేదవారికి బియ్యం ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అలాగే రైతులకు రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజల పక్షాన ప్రభుత్వం ఉన్నదని అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రకటనలో తెలిపారు. 12 వార్డులకు గాను ఒకటో వార్డు తమ్మల గాయత్రి, రెండవ వార్డుకు మంచిర్యాల మహేశ్వరి, మూడవ వార్డుకు కౌసర్ బేగం, నాలుగో వార్డ్, దుంపల మంజుల, ఐదవ వార్డ్ అట్కరి చంద్రయ్య, ఆరో వార్డు కు సయ్యద్ గఫర్, ఏడవ వార్డు మతమాల భాగ్యవతి, ఎనిమిదో వార్డ్ స్వతంత్ర అభ్యర్థి సిద్ధి శ్రీధర్ గుప్తా, 9వ వార్డుకు గాదే తిరుపతి, పదో వార్డు పద్మ శ్రీకాంత్, 11వ వార్డు రామగళ్ళ లక్ష్మి (బి ఆర్ ఎస్) 12వ వార్డ్ కు ఎరుకల దశరథం గెలిచారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో ఉత్కంఠ కింగ్ మేకర్ బీఆర్ ఎస్

### చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు



కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిస్థితిని సృష్టించాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ కింగ్ మేకర్‌గా నిలవడం ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది.మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 19 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ముఖ్యమైన విజయంగా భావిస్తున్నప్పటికీ, మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు అవసరమైన మెజారిటీ మాత్రం సాధించలేకపోయింది. మరోవైపు బీజేపీ పార్టీ 16 స్థానాలు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం 11 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రస్తుతం రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే స్థితికి చేరుకుంది. అదనంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.మున్సిపల్ చైర్మన్‌ను ఏర్పరచడానికి మొత్తం 25 స్థానాల మద్దతు అవసరం. ప్రస్తుతం ఏ పార్టీకి కూడా స్వతంత్రంగా ఆ సంఖ్య లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు అత్యంత కీలకంగా మారింది. బీఆర్ఎస్ ఎవరికి మద్దతు ఇస్తుందనే అంశంపైనే కామారెడ్డి మున్సిపాలిటీలో తదుపరి చైర్మన్ ఎవరు అన్నది నిర్ణయించబడనుంది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ మద్దతు కోసం రాజకీయ చర్చలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ పరిణామాలు కామారెడ్డి మున్సిపల్ పాలన దిశను నిర్ణయించనున్నాయి.స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొన్న ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ తీసుకునే నిర్ణయం కీలకమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎంఎల్ఏ గంప గోవర్ధన్ తీసుకునే నిర్ణయము పై మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు

## నీతి నిజాయితీ పాలనందిస్తాం

### ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :నీతి నిజాయితీతో పాలననందించి మున్సిపాలిటీలను ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి తో కలిసి మీడియా తో మాట్లాడుతూప్రజల ఆశీర్వాదం తోవనపర్తి,పెబ్బేరుమున్సిపాలిటీలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దంకా మోగించడం కృతజ్ఞతలు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసాన్ని ఓటు రూపంగా తెలిపారు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలిస్తే స్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి 75% ప్రజలు తమవైపు ఉన్నారన్నారు.మతరాజకీయాలుచెస్తున్న బీజేపీ పార్టీ,రాస్త్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అభివృద్ధికి పట్టం కట్టారు- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డిప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో అభివృద్ధికి పట్టామ్ కట్టారని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలన తో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ద్వారా తమకు అభివృద్ధి చెందుతామన్న నమ్మకంతో అభివృద్ధికి పట్టాభి గడ్డారన్నారు. వాటికి వ్యతిరేకంగా పనిచేసిన వారిని సహించబోమని సస్పెండ్ చేసిన వారిని భవిష్యత్తులో పార్టీలో తీసుకోబోవు అని స్పష్టం చేశారు. నూతనంగా విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థులను ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ డిసిసి చైర్మన్ శంకర్ ప్రసాద్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య విజయం సాధించిన వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్లో కాషాయం జెండా రెప రెప

### బల్దియ పై బండి సంజయ్ వ్యూహం
### కరీంనగర్ కార్పొరేషన్ బండి సొంతం
### అభ్యర్థుల కేటాయింపుల్లో రిపోర్టే ఫైనల్



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 13 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పోరేషన్ ఎన్నికల్లో కమలం వికసించింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో దోబూచులాడిన విజయం కార్పొరేషన్ ఎన్నికల్లో అందిపుచ్చుకుంది. ప్రత్యర్థి పార్టీలు దరిదాపుల్లో రాకపోవడం విశేషం. విజయాన్ని అందుకున్న భారతీయ జనతా పార్టీ సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒంటి చేత్తో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో సక్సెస్ అయ్యారు. అంచనాలకు మించిన ఫలితాలను సాధించి కార్పొరేషన్ కైవసం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.మైనార్టీల ప్రభావం తీవ్రంగా ఉన్న కరీంనగర్ బల్దియాను బీజేపీ కైవసం చేసుకోవడం అసాధ్యమన్న మాటలను తోసేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న తీరు సంచలనంగా మారింది. ఈ సారి వ్యూహాత్మకంగా వ్యవహరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తనదైన స్టైల్లో ప్రచార పర్వాన్ని కొనసాగించారు. ఓ వైపున రోడ్ షోలు నిర్వహిస్తూ మరో వైపున గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకుంటూ బీజేపీ అభ్యర్థులగ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకుంటూ బీజేపీ అభ్యర్థుల గెలుపునకు మార్గం సుగమం చేశారు. గత పాలకవర్గంలో కేవలం 13 స్థానాలకే పరిమితమైన బీజేపీ ఈ సారి ఏకంగా 30 స్థానాల్లో విజయ దుందుభి మోగించడం సంచలనంగా మారింది. మొత్తం 66 డివిజన్లలో 30 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ 14 స్థానాల్లో, బీఆర్ఎస్ 9 చోట్ల, ఎంఐఎం మూడు చోట్ల, స్వతంత్రులు, ఏఐఎఫ్బీ పార్టీకి చెందిన అభ్యర్థులు 10 స్థానాల్లో గెలిచారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించే విధంగా క్యాంపెయిన్ నిర్వహించిన కేంద్ర మంత్రి తన బ్రాండ్ ఇమేజ్ చాటుకున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి తీరాలన్న సంకల్పంతో ముందుకు సాగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎన్నికల ముందు నుండే కసరత్తులు చేశారు. పార్టీ శ్రేణులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమీక్షలు నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న నాయకుల నుండి మొదలు జిల్లా స్థాయి నాయకులను సమన్వయ పరుస్తు సాగిన ఆయనహొహొనోటిఫికేషన్ విడుదలైన తరువాత ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలిస్తూ ఆచూతూచి అడుగులు వేశారు. ఏ మాత్రం అవకాశం చిక్కిన ఇతర పార్టీల నాయకులు పట్టుబిగించే అవకాశం ఉందన్న విషయంపై దృష్టిలో పెట్టుకుని తనదైన శైలిలో వ్యవహరించారు. అభ్యర్థుల ఎంపిక కోసం ప్రత్యేకంగా సర్వేలు జరిపించిన సంజయ్ ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది గ్రౌండ్ రిపోర్ట్ ఎప్పటికప్పుడు తెలుసుకుని అనుగుణంగా పావులు కదిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్లేట్లు అందజేసిన

### మాజీ రిటైర్ పీజిహెచ్ఎం లాడేవార్ గంగాధర్



బోథ్, ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర) అదిలాబాద్ జిల్లా బోత్ మండలంలోని కరాత్వాడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చదువుకుంటున్న పేద విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి శుక్రవారం మాజీ రిటైర్ పి జిహెచ్ఎం లాడే వార్ గంగాధర్ తన తల్లిదండ్రులు కీర్తిశేషులు లాడేవార్ గంగుబాయి రాములప్ప జ్ఞాపకార్థం కార్తం పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థిని విద్యార్థులకు 35 ప్లేట్లను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా లాడేవారు గంగాధర రిటైర్ పీజిహెచ్ఎం మాట్లాడుతూ కీర్తిశేషులు అయిన తన తల్లిదండ్రుల పేరిట నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో తినడానికి ప్లేట్లను అందజేయడం చాలా సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొని యువతి మృతిరెండేళ్ల తరవాత జాహ్నవికి భారీ పరిహారం

కర్నూలు,ఫిబ్రవరి:అమెరికాలో ఓ బాధ్యత గల పోలీసు అధికారి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు యువతి కందుల జాహ్నవి(23) అనే యువతి కుటుంబానికి న్యాయం జరిగింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారిని విధులనుంచి తొలగించడంతో పాటు మృతురాలు కుటుంబానికి అక్కడి ప్రభుత్వం రూ. 262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కర్నూలు జిల్లాకు చెందిన జాహ్నవి పై చదువుల కోసం అమెరికా వెళ్లింది. 2023 జనవరిలో సియాటెల్ నగరంలో రోడ్డు దాటుతున్న జాహ్నవిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో జాహ్నవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదానికి కారణమైన డేనియల్ అడరర్ అనే పోలీసు అధికారి కనీసం బాధ్యతగా ప్రవర్తించక పోగా ఎగతాలిగా మాట్లాడారు. ఆమె చనిపోయింది,

ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుంది హహహ ' అంటూ ఎగతాలిగా మాట్లాడాడు. కారుతో ఢీకొట్టి కనీసం పాశ్చాతాపం లేకండా వెకిలిగా ప్రవర్తించిన అధికారిపై సియాటెల్ నగర యంత్రాంగ చర్యలు తీసుకంది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.